ఆర్టీసీ బస్సు టైర్ పగిలి నలుగురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆర్టీసీ బస్ టైరు పగిలి నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న టీస్ 02 యు ఏ 2602 ఆర్టీసీ బస్సు వెనుక టైర్లు రెండు బ్లాస్ట్ అయ్యాయి. దీంతో బస్సులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గోదావరిఖనికి చెందిన ఇద్దరు, అక్కనపేట మండలంలోని కుందన వాని పల్లి గ్రామానికి చెందిన మరో ఇద్దరికి గాయాలు కాగా వారిని హుస్నాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గాయాలైన ప్రయాణికులను మెరుగైన వైద్య కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

1

గురువారం | 19 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ఆర్టిజన్స్‌కి కన్వర్షన్ ఇవ్వాలి

టీవీఎసి జేఏసీ జాయింట్ సెక్రటరీ చంద్రారెడ్డి



నవతెలంగాణ-మెదక్

ఆర్టిజన్స్‌కి కన్వర్షన్ ఇవ్వాలని టీవీఎసి జేఏసీ జాయింట్ సెక్రటరీ చంద్ర రెడ్డి కోరారు. ఆర్టిజన్స్ అందరికీ కన్వర్షన్ ఇవ్వాలని టీవీఎసి జేసీసీ రాష్ట్ర కమిటీ ఈ మధ్యలోనే (తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ) ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా మెదక్ టీఎన్‌జీవో భవన్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ప్రత్యేక ఆహ్వానితులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, టీఎస్‌యూఈఈయూ, సీఐటీయూ నాయకులు రవీంద్ర ప్రసాద్, రాజు నాయక్, యం. నర్సింలు, రాములు,యాదగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్‌గా బి, స్వామి, కో- కన్వీనర్ గా దుర్గేష్, కొండల్ రెడ్డి,కో చైర్మన్ నాగరాజు , జాయింట్ సెక్రటరి గా చంద్ర బానప్ప,కే అశోక్, సిహెచ్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి .మురళి,పి, రాజిరెడ్డి,కే రాజ్ కుమార్, సోషల్ మీడియా జి.నాగరాజులను ఎన్నుకోవడం జరిగింది.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

తులం బంగారం, రూ.10వేల అపహరణ

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని డాకూరు గ్రామంలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారంతో పాటు నగదును అపహరించారు. జోగిపేట ఎస్ఐ పాండు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్రారం స్వరూప తన భర్త పోచయ్యతో కలిసి ఈనెల 17న మంగళవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి తాలెల్మ గ్రామంలోని వారి బంధువుల ఇంటికి ఫంక్షన్ కోసం వెళ్లారు. బుధవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో నుంచి ఒక తులం బంగారం, రూ.10 వేల నగదును దొంగలే ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. బాధితురాలు స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.4.20లక్షలు పలికిన వినాయక లడ్డు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పోచారం గ్రామంలో శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవ గణనాథునీ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం రాత్రి జరిగిన గణనాథుని మహా ప్రసాదం వేలం పాటలో నాలుగున్నర లక్షలకు గ్రామానికి చెందిన తలారి నగేష్ లడ్డును దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. ఆ గణపయ్య కటాక్షం వల్ల గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు చెప్పారు. వేలంపాటలో లడ్డును దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపాడు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపంలో మాజీ జెడ్పీటీసీ పూజలు



నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లిలో గ్రామ కృషి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయి కుమార్ సతీసమేతంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని యూత్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌టస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, బీఆర్‌టస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు గడ్డం భాస్కర్, బక్కన్న, నాగరాజ్ గౌడ్, కృషి యూత్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కుంటలో పడి యువకుడు మృతి



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ గూడెం పరిధిలోని మారేటి కుంటలో పడి ఓ యువకుడు మృతి చెందాడు. జోగిపేట ఎస్సై పాండు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నాసాగర్ గ్రామానికి చెందిన చవిటి పవన్ కళ్యాణ్ (25) అనే యువకుడు ఈనెల 17న మధ్యాహ్నం అందోలు కల్లు డిపోలో పనిచేసేందుకు వెళుతున్నట్టు ఇంట్లో చెప్పి వచ్చాడు. అప్పట నుంచి ఇంటికి వెళ్లలేదు. బుధవారం మధ్యాహ్నం మారేటి కుంటలో విగతజీవిగా కనిపించాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మండపాల్లో అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి బుధవారం దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు శేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాదారం పెద్దమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పంచాయతీ గ్రామమైన మాదారంలో స్థానిక ముదిరాజ్ సంఘం నేతృత్వంలో పెద్దమ్మ గుడి ఆలయం నిర్మాణం కోసం బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సామూహికంగా పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, నాయకులు కలాలి రాజు గౌడ్, ఎస్ విజయ్ గౌడ్, ఎల్లయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్, సీతారాం సింగ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు

ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి



రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లాలోని రెవెన్యూ, డివిజన్ అధికారులు, పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణ.. ఓటర్ జాబితా ప్రచురణ పద్ధతి అంశాలపై బుధ వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 646 గ్రామ పంచాయతీలో 5720 వార్డులు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 8,36,370 మంది ఓటర్లు ఉన్నా రన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఒక కుటుం బానికి సంబంధించిన అన్ని ఓట్లు ఒకే వార్డులో ఉండే విధ ంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని వివిపీలు, వీవీఐపీల పేర్లు జాబితాలో మిస్‌కాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల ప్రచురించిన ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుంచి 21 వరకు సంబంధిత ఎంపీడీవోలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంపీ డీవోల వద్ద పరిష్కారం కాకుంటే జిల్లా పంచాయతీ అధికారి కార్యాల యంలో అభ్యంతరాలు తెలపాలన్నారు. ఈ అభ్యం తరాలను జిల్లా పంచాయతీ అధికారి ఈనెల 26వ తేదీలోగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇటీవల ప్రచురించిన ఓటరు జాబితా ప్రచురణ అభ్యంతరాల స్వీకరణపై అన్ని గ్రామాల్లో దండోరా ద్వారా ప్రచారం చేయాలని తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులు కృషి చేయాలన్నారు. ఏదైనా వార్డుల్లో 650 మంది ఓటర్ల కంటే ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉంటే రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 19న మండల స్థాయిలో జరిగే రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయా మండలాలకు చెందిన రాజ కీయ పార్టీల నాయకులు అందరూ పాల్గొనేలా అభ్యం తరాలు స్వీకరించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాగుతున్న... వంట నూనెలు





- దిగుమతి సుంకం పెంచిన కేంద్రం
- ఒక్కసారిగా రిటైల్ ధరల పెంపు
- సామాన్యులు, మధ్య తరగతి ప్రజలకు భారం
- లీటర్ నూనెపై రూ.20 వరకు పెరుగుదల
- దసరా, దీపావళి పండగల వేళ ధరల పెరుగుదల
- పిండివంటలు, స్వీట్స్ ఇతర వస్తుల ధరలపై ప్రభావం
- పాత స్టాక్‌నూ ధర పెంచి అమ్ముతున్న వైనం
- ధరల నియంత్రణలో కేంద్రం విఫలం: సీపీఐఎం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వంటకాల తయారీలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో వంట నూనెను వాడుతారు. కుటుంబం అభిరుచి, స్థానికంగా లభ్యతను బట్టి నూనెలను ఎంచుకుంటారు. అయితే వంటల్లో మంచినూనెగా పిలిచే వేరుశనగ, విజయ, సన్‌ఫ్లవర్, ఫ్రీడం, పారస్, ఫామాయిల్ నూనెలు వాడతారు. దేశీయంగా కాటన్, రైస్ బ్రాన్, వేరుశనగ, ఆవనూనెలు తయారవుతాయి. అయితే ఇవి మన వినియోగానికి సరిపడ ఉత్పత్తి కాకపోవడం వల్ల విదేశాల నుంచి ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా నూనె గింజల సాగు నామమాత్రంగానే ఉంది. వేరుశనగ కొద్ది పాటి పంటగానే వేస్తారు. అది కూడా పచ్చి శనగకాయల్ని పల్లీలుగా విక్రయించడం, లేదంటే పల్లీలుగా మార్చి అమ్మకాలు చేయడంతోనే సరిపోతుంది. పల్లి నూనె తయారీకి సరిపడ సాగు కావడంలేదు. గతంలో కుసుమలు పండేది. ఇప్పుడా పంట కనుమరుగైంది. రైస్ బ్రాన్ నూనె తయారీ కూడా జగరట్లేదు. పత్తి గింజల నుంచి నూనె తయారీ చేసే అవకాశమున్నా ఈ ప్రాంతంలో పండే పత్తి కేవలం విక్రయాలకే పరిమితం చేస్తారు.

> అధిక దిగుమతులతో నూనె గింజల ధరలు దేశీయంగా పడిపోతున్నాయని చెప్పి.. కేంద్రం వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్లుగా దిగుమతుల సుంకాన్ని పెంచినా దేశీయంగా వంట గింజల ధరలు పెరగకపోగా వంట నూనెల ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయి. నాలుగైదు రోజులుగా మార్కెట్లో వంట నూనెల రిటైల్ ధరలు మండుతున్నాయి. లీటర్ నూనెపై రూ.20 నుంచి 25 వరకు పెరగడంతో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలపై భారాలు పడుతున్నాయి. దసరా, దీపావళి పండుగల వేళ వంట నూనెల ధరలు పెరగడంతో వినియోగదారులపై భారాలు పడనున్నాయి. పైగా పిండి వంటలు, స్వీట్లు, ఇతర వస్తువుల ధరలపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది. పాత స్టాక్‌ను కూడా వ్యాపారులు కొత్త స్టాక్‌గా ధరలు పెంచి విక్రయిస్తున్నారు. కేంద్రం జోక్యం చేసుకుని వంట నూనెల ధరల్ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

20 శాతం దిగుమతి సుంకం పెంపు

వివిద దేశాల నుంచి దిగుమతి అవుతున్న వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల 20 శాతం దిగుమతి సుంకాన్ని పెంచింది. మన దేశంలోకి అధిక శాతం దిగుమతులతో వంట గింజల ధరలు దేశీయంగా పడిపోతున్నాయని చెప్పి కేంద్రం వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. దేశీయంగా వంట గింజల ధరలు పెరగాల్సి ఉన్నా ఆ ప్రక్రియ జరగలేదు. కానీ..! ఉన్నట్లుండి వంట నూనెల ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయి. దేశంలో నూనె గింజల ఉత్పత్తి తగ్గిపోవడం, జరిగే ఉఉత్పత్తి మన అవసరాలకు సరిపడకపోవడంతో ఇతర దేశాల నుంచి దిగుమతులపైనే ఆధార పడాల్సి వస్తుంది. నూనెల వినియోగంలో 50 శాతం పైగా ఉన్న ఫామాయిల్ ఇండోనేషియా, మలేషియా నుంచి దిగుమతి అవుతుంది. ఉక్రేయిన్, బ్రెజిల్ నుంచి సన్‌ఫ్లవర్, యూఎస్ నుంచి సోయా బిన్ దిగుమతి అవుతుంది. కేంద్రం దిగుమతి సుంకాన్ని పెంచే సరికి వివిద దేశాల నుంచి వంట నూనెల్ని దిగుమతి చేసుకునే కంపెనీలు ఉన్నట్లుండి లీటర్ నూనె ధరను భారీగా పెంచి విక్రయిస్తున్నాయి.

లీటర్‌పై రూ.20 వరకు పెంపు

కేంద్రం దిగుమతి సుంకాన్ని పెంచిన కారణంగా నూనె కంపెనీలు ధరలు పెంచాయి. లీటర్ నూనెపై రూ.20 నుంచి 25 రూపాయల వరకు ధర పెరిగింది. 20 శాతం సుంకం పెంచినందుకు లీటర్ ధర ఒకే సారి రూ.20 వరకు పెరగడంతో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైటైల్ మార్కెట్‌లో వంట నూనెల ధరలు మండిపోతున్నాయి. దిగుమతి సుంకాన్ని పెంచకముందు ఫామాయిల్ లీటర్ ధర రూ.100 ఉండగా ప్రస్తుతం రూ.120 నుంచి 130కి పెరిగింది. వేరుశనగ నూనె రూ.155 నుంచి



170కి చేరింది. సన్‌ఫ్లవర్ నూనె ధర రూ.115 నుంచి రూ.140 అయ్యింది. వినియోగం అధికంగా ఉన్న విజయ నూనె ధర రూ.180 చేరింది. పూజల కోసం వినియోగించే నూనె ధర కూడా రూ.110 నుంచి రూ.125కు చేరింది. ఫ్రీడం, పారస్ ఇతర నూనెల ధరలు కూడా లీటర్‌కు రూ.20 వరకు పెరిగాయి.

పండుగల వేళ మరింత భారం

వంట నూనెల వాడకం అనివార్యంగా అన్ని వంటల్లోనూ వాడాల్సి వస్తుంది. నిత్యం కూరలు, టిఫిన్స్, స్నాక్స్ వంటి వంటకాల్లో వాడుతారు. రోజువారి వాడకాన్ని కొనే నూనెల ధరల్నీ భరించడం కష్టంగా మారడమే కాకుండా దసరా, దీపావళి పండలు కూడా ఉండడంతో మరింత భారం పడే అవకాశముంది. దసరా, దీపావళి పండగలకు పెద్ద ఎత్తున జనం పిండివంటలు చేసుకుంటారు. ఫామాయిల్ ధరలు కూడా పెరగడంతో పిండి వంట ఖర్చు పెరుగుతాయంటున్నారు. పేదలు, సామాన్యులు ఆ పిండి వంటలకు కూడా దూరమయ్యే ప్రమాదముంది. మరో పక్క నూనె ధరలు పెరగడంతో హోటళ్లు, దాబాలు, ఫాస్ట్‌పుడ్‌సెంటర్స్, బేకరీ, కర్రీపాయింట్స్, స్వీట్‌హౌస్, మిర్చీ బండ్లల్లో తయారయ్యే వంటకాల ధరలు కూడా పెరిగే ప్రమాదముంది.

ధరల నియంత్రణలో కేంద్రం అశ్రద్ధ:

నర్సమ్మ, సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మెదక్



ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం అశ్రద్ధ చూపుతుంది. కార్పొరేట్ వ్యాపార శక్తుల లాభాల కోసం ధరల నియంత్రణను ఎత్తేశారు. దిగుమతులు పెరగడంతో దేశీయంగా నూనె గింజల ధరలు తగ్గుతున్నాయని కేంద్రం చెబుతోంది. మరి 20 శాతం దిగుమతి సుంకాన్ని పెంచాకనైనా దేశీయంగా నూనె గింజలు ధరలు ఏమైనా పెరిగాయా అంటే అదీలేదు. పైగా నూనెల ధరలు పెరిగాయి. దిగుమతి సుంకం పెరగ ముందు దేశంలో 30 లక్షల టన్నుల వంట నూనెల స్టాక్ నిల్వ ఉందని, అది 40 రోజుల వరకు దేశీయ ప్రజల అవరాలకు సరిపోతాయని కేంద్రం చెబుతుంది. పాత స్టాక్ ధరలు పెంచవద్దని కేంద్రం చెప్పినా వంట నూనెల సంస్థలు మాత్రం పాత స్టాక్‌ను కూడా ధరలు పెంచే అమ్ముతున్నారు. కేంద్రం జోక్యం చేసుకుని వంట నూనెల ధరల్ని నియంత్రించాలి.

వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

- కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దని సిద్ధిపేట జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్ప రవికుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. బోర్డు అడిట్ కమిటీని నియమించి నిధుల దుర్వినియోగం కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. రాష్ట్రంలో సుమారు 25 లక్షల మందికిపైగా భవన, ఇతర నిర్మాణరంగ కార్మికులు వివిధ వృత్తుల్లో పనులు చేస్తున్నారన్నారు. వీరంతా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాలకు చెందిన పేదలన్నారు. సంక్షేమ పథకాలకు నిధులు పెంచడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 1996 చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోతిరెడ్డి రాజు, నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు కనక స్వామి, బాల నరసయ్య, బాలకిషన్, మల్లేశం, రాజశేఖర్, లక్ష్మి, కాంతమ్మ,వినోద, రేణుక, ఎల్లమ్మ, రాజు పాల్గొన్నారు.

రైతాంగ పోరాట స్ఫూర్తితో ఇండ్ల స్థలాలు సాధించుకుందాం



నవతెలంగాణ-కంది

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో పేదలకు ఇండ్ల స్థలాలు సాధించుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు అన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభను మండల కేంద్రంలో బుధవారం నిర్వహించరు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సిములుతో కలిసి జయరాజు మాట్లాడుతూ.. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనన్నారు.నాడు నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా, దేశ్ ముకులకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులే అని గుర్తు చేశారు. ఆ పోరాటం ఫలితంగా పది లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు దక్కాయని, మూడు వేల గ్రామాలు దేశ్‌ముఖ్‌ల చెంనుంచి విడిపించబడి గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పడ్డా యన్నారు. నాలుగువేల మంది కమ్యూనిస్టు నాయకులు ప్రాణార్పణ చేశారన్నారు. నేడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తాము అంటే తామే వారసులమని అనేక రాజకీయ పార్టీలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నాడు నైజాం రజాకార్లు, దేశముఖ్‌ల గుండాలు, నెహ్రూ సైన్యాలతో తలపడింది కమ్యూనిస్టులేనన్నారు. నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల ప్రతీ సమస్యపై నికరంగా పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. కంది ప్రజలు గత యిరవై ఏండ్లుగా ఇండ్ల స్థలాలు లేక అద్దె కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. కందిలో 615 సర్వే నెంబర్‌లో అనేకమంది పెద్దలు ఎకరాల కొద్ది కబ్జాలు చేస్తుంటే ప్రభుత్వ యంత్రాంగానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను వెంటనే పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పేదలు స్థలాలని ఆక్రమించుకుంటారని గుడిసెలు వేసుకొని జీవనం కొనగ సాగిస్తాంన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, నర్సింలు, ఆనంద్, షబానా, సంజీవ, మమత, సాబేర్, రమేష్, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

నల్లవాగు ప్రాజెక్టు నీళ్లు రెండో పంటకు ఇవ్వాలి



నవతెలంగాణ-కల్హేర్

నల్లవాగు ప్రాజెక్ట్ నీళ్లను కల్హేర్ మండలంలోని అన్ని గ్రామాల రైతుల రెండో పంటకు ఇవ్వాలని.. నల్లవాగు ప్రాజెక్ట్ వరద నీళ్ల నిజం సాగర్ బ్యాక్‌వాటర్‌లో కలిపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కల్హేర్‌లో బుధవారం జరిగిన ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. నల్లవాగు ప్రాజెక్టు నారాయణఖేడ్ నియోజక వర్గంలో ఉన్నప్పటికీ.. ఇక్కడ ప్రజలకు మాత్రం ఒక్క పంటకు కూడా సరిగా ఉపయోగపడడం లేదన్నారు. పక్క జిల్లాలోని పిట్లం మండలం రైతులకు రెండు పంటలకు పూర్తిస్థాయిలో నీళ్ల అందుతున్నాయ న్నారు. ఉమ్మడి కల్హేర్ మండలంలోని ప్రజల భూములు ప్రాజెక్టులో పోయాయన్నారు. కానీ ఇక్కడ ప్రజలకు రెండో పంటకు కూడా నీళ్లు రావడం లేదన్నారు. కల్హేర్ మండలం అన్ని గ్రామాలకు రెండో పంటకు సైతం నీళ్ల ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని చెప్తున్నా.. ఇంకా అనేక మంది రైతుల రుణ మాఫీ జరగలేదన్నారు. రైతులందరికీ ఎటువంటి నిబంధన లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ సీపీఐ(ఎం) ఇంచార్జ్ నల్లవల్లి రమేష్, నాయకులు సతీష్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



నవతెలంగాణ-సదాశివపేట

పోషణ మాసం ప్రోగ్రాంలో భాగంగా జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, సదాశివపేట ప్రాజెక్టు సీడీపీఓ చంద్రకళ, సెక్టార్ సూపర్వైజర్ మణమ్మ, పోషణ అభియాన్ డీసీ సౌమ్య, బీ.సీ లక్ష్మణ్ సదాశివపేట ప్రాజెక్టు, సదాశివపేట సెక్టార్, కోహిర్ బేస్ అంగన్వాడీ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. మంచి పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, పళ్ళు, కూరగాయలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలరి గర్భిణులకు సూచించారు. కిశోర బాలికలు మంచి ఆహారం తీసుకోవాలని.. ఐఎఫ్ఏ టాబ్లెట్స్ కూడా వేసుకోవాన్నారు. గర్భిణులు అంగన్వాడీ టీచర్ మరియు ఆశ ఏఎన్ఎంలు ఇచ్చిన సూచనలను పాటించాలన్నారు.

గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దశల వారీ నిరసనల్లో భాగంగా పట్టణంలోని గురుకులంలో బుధవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని, ఉపాధ్యా యులు వత్తిడి లేకుండా పనిచేసేటట్లు ఉండాలన్నారు. విద్యార్థులపై మానసిక వత్తిడి, పౌష్టికాహారలోపం, శారీరక వ్యాయామం లోపం వివిధ మానసిక రుగ్మతలకు దారితీసి ఆత్మహత్యలకు కారణమౌతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో జీఓ నెం.16 ఉత్తర్వులు ఇచ్చిందని.. ఆ టైంటేబుల్ శాస్త్రీయంగా లేదని, విద్యార్థులపై వత్తిడి పెంచేదిగా ఉన్నదన్నారు. పాంశాలల ప్రాంగణంలో వసతి గృహాలు లేనందున నూతన పనివేళలు సిబ్బందికి కూడా కష్టంగా మారినట్టు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11.15 వరకు ఏకబిగిన తరగతిలో కూర్చోవటం, కేవలం పది నిముషాల వ్యవధిలో 600 మంది విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవటం, ఉదయం స్నాన గదులకు కేవలం 15 నిమిషాలు మాత్రమే సమయం నిర్ణయించటం సమంజసం కాదన్నారు. ఉదయం 7 గంటలకు అల్పాహారం అందించి మధ్యాహ్నం వంటి గంటకు భోజనం పెట్టడంతో ఆకలికి ఆగలేకపోతున్నారని, సాయంత్రం 4.30 గంటలకు స్నాక్స్ ఇచ్చి, 6.30 కే భోజనం పెట్టడంతో సరిగా తినటం లేదన్నార. పనివేళలను విద్యార్థులకు అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. 2016-17లో అత్యధికంగా 750 గురుకులాలను ఒకేసారి ప్రారంభించారని, అవన్నీ అద్దె భవనాల్లో అరకొర వసతులతో నిర్వహిస్తున్న భవనాల్లో అత్యధికం గురుకులాల నిర్వహణకు అనుకూలంగా లేవని, కొన్ని పాఠశాల్లో తరగతిగదులే వసతిగృహాలుగాఉన్నాయి. ఇలాంటి ఎన్నో సమస్యలన్నాయని.. వాటన్నింటినీ వెంటనే పరిస్కరించాలన్నారు. కాబట్టి వెంటనే టైం టేబుల్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభ రాణి, మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య నాయుడు, కార్యదర్శి హలీం, గురుకుల ఉపాధ్యాయులు జయ, స్వప్న,ఉమ, లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. .....

మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్

- అన్నదాతల పట్ల వివక్షత చూపడం సరికాదు
- సీఎం రేవంత్ రెడ్డి నేటికీ రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా



నవ తెలంగాణ-మిరుదొడ్డి

మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్నదాతల పట్ల వివక్ష చూపుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి సుకూరి లింగం, రాజ మహేందర్ రెడ్డిలు అన్నారు. రుణమాఫీపై ఆంక్షలు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ గోడును వెల్లబోసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని మోసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకుండా ఆంక్షలు విధించడమేంటని ప్రశ్నించారు. రెండు లక్షల పైన రుణాలు తీసుకున్న రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదని, రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రుణాలు తీసుకున్న అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి చేతులు దులిపేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తే రైతులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ నాయకులు రావాలన్నారు. రుణమాఫీ చేశామని చెబుతున్న దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి రైతులు చేస్తున్న ధర్నా కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. శ్రీనివాస్ రెడ్డి రైతుల గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చూడాలన్నారు. లేదంటే గ్రామాల్లోకి వస్తే రైతులు తరిమికొడతారని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ ప్రతి అన్నదాతకు వర్తింప చేయకపోతే సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని తేల్చి చెప్పారు.

రైతులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే

మిడిదొడ్డి మండల కేంద్రంలో రైతులు ధర్నా చేపడుతున్న విషయాన్ని తెలుసుకొని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులతో ఫోన్లో సంభాషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులు మండల కేంద్రంలో కాకుండా జిల్లా కలెక్టర్, సెక్రటేరియకు కూడా ధర్నా చేసేందుకు వస్తే తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లాల సత్యనారాయణ, బుర్ర లింగం గౌడ్, చార్వాక కుమార్, తుమ్మల బాలరాజు, జోగ్యారి బాల నరసింహులు, హైమద్, ప్రసాద్ వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సంగారెడ్డి
గురువారం | 19 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నిమజ్జనాలు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. వినాయక నిమజ్జనాల దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. అర్ధరాత్రి వరకు సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు, సదాశివపేట జహీరాబాద్ పట్టణ చెరువులను సందర్శించి.. భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా చూశారు. గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా ముగియడంలో కీలకంగా వ్యవహరించిన సిబ్బందిని అభినందించారు. అందుకు సహకరించిన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిశారు.

కంకర క్రషర్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని రాళ్లకత్వ గ్రామ శివారులో గల క్రషర్ల వల్ల తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని.. వెంటనే ఆ క్రషర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సదరు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా గల సర్వేనెంబర్ 286లోని రైతులకు ఇచ్చిన అసైన్డ్ భూముల్లో చట్ట విరుద్ధంగా నిబంధనలు ఉల్లంఘించి నూతన కంకర క్రషర్ల వ్యవహారం కొనసాగుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. క్రషర్ల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసర్గా(ఏడీఏ) వెంకట్ లక్ష్మి సంగారెడ్డికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో బుధవారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి వివిధ మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ప్రేమ్ రాజ్, ప్రతిభ, ఝాన్సీ లక్ష్మి, గణేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా భూసేకరణ ప్రక్రియ

నవతెలంగాణ-న్యాల్కల్

కలెక్టర్ ఆదేశాలతో నిమ్జ్ ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ వేగవంతం అయింది. అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి భూములు సేకరిస్తున్నారు. బుధవారం రేజింతల్ పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిమ్జ్ భూసేకరణ ప్రత్యేక క్యాంపు కొనసాగించారు. భూములు కోల్పోయే నిమ్జ్ రైతుల నుంచి కన్సెంట్ అవార్డు కోసం జిల్లా కలెక్టర్ పంపనున్నట్టు అధికారులు తెలిపారు. రైతుకు ఎకరానికి 15 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. త్వరలోనే పట్టా, గౌటన్ కలిపి 1700 ఎకరాల భూమి నిమ్జ్ పరిదిలో ఉందన్నారు. కాగా ఇప్పటివరకు రైతులు స్వచ్ఛందంగా సుమారు 280 ఎకరాలు నిమ్జ్ కోసం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ నిమ్జ్ అధికారులు సిబ్బంది రాచయ్య స్వామి, గోకుల్, పురుషోత్తం, సురేఖ, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నిమ్జ్ రైతులు ఉన్నారు.

మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి మృతి తీరని లోటు



నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి మృతి తీరని లోటు అని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డుకాలనీకి చెందిన ఆయుర్వేదిక్ డాక్టర్ బిచ్చయ్య సతీమణి, మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి బుధవారం రోజున మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న తన్వీర్.. కృష్ణవేణి మృతదేహానికి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు మాజీ కౌన్సిలర్ శేఖర్ నాయకులు వెంకట్, బీజీ సందీప్, బలరెడ్డి, నర్సింహ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రతిభ చాటిన క్రీడాకారులు వివరాలు అందజేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎండి ఆదేశాలతో క్రీడా పాలసీని రూపొందించిందని జిల్లా యోజన క్రీడల అధికారి మొగల్ కాసిం బేగ్ తెలిపారు. ఈ నేపథ్యంలో 2019 నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన క్రీడాకారులు తమ వివరాలను జిల్లా యువజన క్రీడా కార్యాలయం కలెక్టరేట్ రెండో అంతస్తులో ఈనెల 24వ తేదీ లోపు అందజేయాలన్నారు. పోటీల్లో పాల్గొన్న వివరాలు, పొందిన పతకాలు, ధృవపత్రాలు రెండు పాస్పోర్ట్ సైజ్ఫోటోలతో దరఖాస్తులు వ్యక్తిగతంగా అందజేయాలన్నారు. క్రీడాకారులు అందించే సమాచారాన్ని కోచ్, పీడీ పీఈటిలు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 7981798957ను సంప్రదించాలన్నారు.

స్వచ్ఛత పరిశుభ్రతపై మానవహారం

నవతెలంగాణ-న్యాల్కల్



మండలంలోని చాల్కి, హద్నూర్, రామ్తీర్థం, మరియంపూర్, రేజింతల్, న్యామతబాద్తో పాటు పలు గ్రామాల్లో విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అధికారులు బుధవారం స్వచ్ఛతా పరిశుభ్రతపై మానవహారం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టి.. ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గులు పోటీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు ధనరాజ్, అరుణ జ్యోతి, కృష్ణ ప్రతాప్ రెడ్డి, శివానంద్, తిరుపతి, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, వైద్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లారం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్గా శ్రీదేవి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిన్నారం మండలంలోని బొల్లారం తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్గా ఎన్.శ్రీదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. శంకరపేట్లో విధులు నిర్వహించిన ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. కాగా ఆరుగురు టీజీటీలు, 13 మంది పీజీటీలు ప్రిన్సిపాల్తో కలిపి మొత్తం 20మంది సిబ్బందికి 20 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. నూతన పాఠశాలకు రావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల సమావేశం హాజరు కావాలి

నవతెలంగాణ-న్యాల్కల్

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఓటర్ల అభ్యంతరాల స్వీకరించేందుకు.. ఎన్నికల అంశాలపై చర్చించేందుకు నేటి(గురువారం) ఉదయం 11:30 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు సమావేశం ఉన్నదని ఎంపీడీఓ రాజశేఖర్ ఓ ప్రటనలో తెలిపారు. ఈ సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రధాని నరేంద్ర మోడీ 74వ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోదావరి రెడ్డి అంజిరెడ్డి రక్తదానం చేశారు. మోడీ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా 15 రోజుల వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. ఈ శిబిరంలో 70 మంది యువకులు రక్తదానం చేశారని.. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలికూరి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు రక్తదానం చేశారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం



నవతెలంగాణ-న్యాల్కల్

రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నటరాజ్ పదోన్నతిపై రాయికోడ్ పాఠశాలకు వెళున్నారు. దాంతో ఆయన్ను రేజింతల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా, చైర్మెన్ రామేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి.. స్వీట్లు తినిపించారు. విద్యార్థులకు ఆయన నేర్పిన క్రమశిక్షణ, చేసిన సేవలను గుర్తించి కొనియాడారు. అనం తరం జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న హెచ్ఎం సఫియా సుల్తానాను చైర్మెన్, మాజీ ఎంపీటీసీలు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రామేశ్వరి, మాజీ ఎంపీటీసీ మల్లిక, గ్రామస్తులు బసయ్య, స్వామి విద్యార్థులు ఉన్నారు.

కానిస్టేబుల్ రవీందర్ మృతదేహానికి ఎస్పీ నివాళి

నవతెలంగాణ-సంగారెడ్డి



పోలీసు కానిస్టేబుల్ రవీందర్ మృతదేహానికి జిల్లా ఎస్పీ రూపేష్ బుధవారం నివాళ్లర్పించారు. అంత్యక్రియల నిమిత్తం జిల్లా పోలీసు శాఖ తరపున రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రవీందర్ 1998లో పోలీసుశాఖలో నియామ కమై జిల్లా పోలీసుశాఖకు ఎనలేని సేవలను అందించారన్నారు. రవీందర్ మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అన్నారు. ప్రస్తుతం పుల్కల్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న రవీదందర్.. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడన్నారు. రెండ్రోజుల క్రితం హైదరాబాద్లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడన్నారు. పోలీస్ శాఖ తరపున అతని కుటుంబానికి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి పుల్కల్ ఎస్ఐ క్రాంతి, పోలీసు సంఘం ప్రెసిడెంట్ దుర్గా రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొని.. తక్షణ సాయంగా రూ.20,000 అందజేశారు.

బోధన, పరిశోధనా నైపుణ్యాలను మెరుగుపరచుకోండి



నవతెలంగాణ-పటాన్చెరు

గీతంలో ఆర్థిక శాస్త్రం బోధిస్తున్న అధ్యాపకులు తమ బోధనా, పరిశోధన నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకుని సమీప భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించాలని గీతం ఉపకులపతి (ఇన్చార్జ్) ప్రొఫెసర్ వై.గౌతమరావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 'బోధనా శాస్త్రం, పరిశోధనా నైపుణ్యాలను పెంచడం : ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ యొక్క ఉపయోగం' అనే అంశంపై బుధవారం నుంచి మూడ్రోజుల పాటు నిర్వహించనున్న అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఎడీపీ) బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ ఉపయోగంపై దృష్టి సారించి బోధన, పరిశోధనలో అధ్యాపకుల నైపుణ్యాలను మెరుగుపంచడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. గీతం మూడు ప్రాంగణాల్లోని ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా వీసీ చెప్పారు. ఈ మూడ్రోజుల ముఖాముఖి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని అధ్యాపకులను ప్రోత్సహించారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకు లపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సూచించారు. గీతం మూడు ప్రాంగణాల్లో సాంఘిక శాస్త్ర సమస్యలను పరిష్కరించడానికి సంయుక్త సహకార ప్రయత్నాల అవసరాన్ని జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. సన్నీ జోష్, ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రస్తుత విద్యా ధోరణులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవడంపె దృష్టి పెట్టాలని అధ్యాపకులను కోరారు. రానున్న రెండు మూడేళ్లలో అత్యుత్తను పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు పరిశోధన కోసం పెద్ద మొత్తంలో నిధులను పొందే లక్ష్యంతో పరిశోధనా ఎజెండాను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.ఈ మూడ్రోజుల ఎఫ్డీపీకి బిట్స్ హైదరా బాద్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. భీమేశ్వర్రెడ్డి ప్రధాన వక్తగా వ్యవహరించనున్నారు. ఎకనామెట్రిక్స్లో ఆర్ యొక్క వినియోగం ద్వారా ఈఎఫ్డీలో పాల్గొనేవారికి మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని జీఎస్ఏహెచ్ఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నెల్సన్ మండేలా షణ్ముగం సమన్వయంచేశారు.శుక్రవారంవరకు ఈ కార్యక్రమం కొనసాగనున్నది.

నేడు మిలాద్ ఉన్ నబీ పండగ ర్యాలీ

నవతెలంగాణ-జహీరాబాద్



మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబి సందర్భంగా నేటి ఉదయం స్థానిక ఈద్గా నుంచి ర్యాలీ మొదలై.. తిరిగి ఈద్గా వద్దకు చేరుకుంటుందని మిలాద్ ఉన్ నబీ వివాహాల కమిటీ అధ్యక్షులు గోరేమియా సికందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. గత 12 ఏండ్లుగా మిలాద్ నబి పండుగ రోజున సామూహిక వివాహాలను జరపడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ యేడు కూడా ఏడుమంది నూతన జంటలకు వివాహాలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకుగాను నూతన వధూవరుల కుటుంబ సభ్యుల కు నేడు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తామన్నారు. పెళ్లికూతురుకు, కుమారుడికి 11 జతల బట్టలు ఇస్తామన్నారు. అంతేకాకుండా వారి వివాహానికి కుటుంబానికి కావాల్సిన బడిబాసన్లతో పాటు.. సాధారణ నిరుపేద కుటుంబంలో వివాహాలకు ఇచ్చే సామాగ్రి అన్నింటినీ తమ కమిటీ ద్వారా అందిస్తు న్నామన్నారు. ఇప్పటివరకు తమ కమిటీ ద్వారా 81 మంది నిరుపేద యువతీ యువకులకు సామూహిక వివాహాలను జరిపించినట్టు చెప్పారు. తమ మిత్రుడు, సహచరుడు కీర్తిశేషుడు మహమ్మద్ ఆలీం నాడు తమతో ఒక్కడిగా ఉంటూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాడని.. ఆయన ఆశయ సాధనకు తాము ఈ కార్యక్రమాన్ని నిరంతంగా కొనసాగిస్తున్నామన్నారు. వధువరులతోపాటు 100 మందికి వారి బంధువులకు భోజన సౌకర్యాన్ని కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా తమతో పాటు జియా ఖాజీ, మాజీ మున్సి పల్ చైర్మెన్ మహమ్మద్ తంజీం, వసీం అక్రమ్, అథర్, జహంగీర్ ట్రాన్స్పోర్ట్, షేక్ మోయిన్, రఫిక్ అన్సారి, జునేద్ ఇస్మాయిల్, అబ్దుల్ మనన్, నాజర్, అబ్దుల్ లాంటి పదిమంది మిత్రులు కలసి ఈ వివాహాలను నిర్వహిస్తున్నామన్నారు.

జాతరకు ముస్తాబైన శేఖాపూర్

- నేడు, రేపు ఉత్సవాలు
- వివిధ రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తులు

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని శేఖాపూర్ గ్రామంలో నేడు, రేపు హాజరత్ షేక్ శహబుద్దిన్ తుర్కీ రోహెమతుల్లా జాతర అంగరంగ వైభవంగా జరగనున్నది. ఇందుకు నిర్వాహకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ యేడు ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా.. మహారాష్ట్రలోని నాందేడ్, ఆకోల, ఔరంగబాద్, ఉస్మానబాద్, ఉద్గిర్, లతూర్, ముంబై, పూణే సిటీలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, రాయచూరు, గుల్బర్గా, చించొలి తో పాటు మరిన్ని నగరాల నుంచి పెద్దఎత్తున జనాలు హాజరై దర్గాను దర్శించుకుంటు న్నారు. తెలంగాణలోని జహీరాబాద్, కోహిర్, సంగారెడ్డి, సదాశివపేట్, పటాన్చెరు, హైదరాబాద్, వరంగల్, తాండూరు, మర్పల్లి, వికారాబాద్ పట్టణాలతో అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడకు హాజరవుతారు. ఉత్సవాలు ఘనంగా జరగడానికి జాతర నిర్వాహక కమిటీ బాధ్యులు ఖిజర్ యప్పై, జాతర కమిటీ అధ్యక్షుడు చష్మోద్దీన్ బృందం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అంతర్జాతీయ ఖవ్వాల్ అయిన అనిస్ రాయిస్ సబ్రీ జమ్మూ కాశ్మీర్, హంసర్ హయత్ నిజమీ ఢిల్లీ మొదటిరోజు తమ ప్రదర్శనను కనబరుస్తారు. రెండోరోజు అజీమ్ నాజ ముంబై మహారాష్ట్ర, ముజ్తబా నాజ అలహాబాద్ యూపీ ప్రదర్శన కనబర్చ బోతున్నారు. రెండో రోజు ప్రత్యేక ఖవ్వాల్గా జునేద్ సుల్తానీ ప్రముఖ ఖవ్వాల్ చేత భక్తి గీతాలు ఆలపించ బోతున్నారు. జాతరకు ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు, సామాజిక సేవకులు పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి చదర్ సమర్పిస్తారు. శనివారం నాడు దంగల్ షరీఫ్తో జాతర ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

రోడ్లకు మరమ్మత్తులు...

అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఇప్పటికే జాతర నిర్వహణను పరిశీలించారు. అక్కడ కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో కార్యక్రమాలను చేపడుతున్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-జహీరాబాద్



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ముల్తానీ అన్నారు. మండలంలోని శాఖాపూర్ గ్రామంలో షేక్ షాబుద్దీన్ జాతర ప్రారంభ సూచకంగా బుధవారం వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలను తమ ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తున్నదన్నారు. ప్రతీయేడు ఇలాగే నిర్వహిస్తూ క్రీడాకారులను యువతను ప్రోత్సహించడంలో ఉత్సవ కమిటీ ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగోపాల్, వస్తావా కమిటీ అధ్యక్షులు చెష్మోద్దీన్, నాయకులు విజేందర్ రెడ, అబ్దుల్లా, సైఫుద్దీన్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా వినాయక మండపం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం పారిశ్రామికవాడలోని ఐడీఏకాలనీలో కులమతాలకు అతీతంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. కాంగ్రెస్ యువజన నాయకుడు అబ్దుల్ బషీర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణనాథుడిని ఏర్పాటు చేయడం విశేషం. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్ బషీర్ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ మండపం వద్ద బుధవారం నిర్వహించిన అన్న దాన కార్యక్రమంలో స్థానిక నాయకులు పీసీసీ కమిటీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, గుమ్మడిదల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, కౌన్సిలర్ పి.సంతోషా లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకుడు వి.వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మితో మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి
- నియోజకవర్గంలో 35వేల మందికి లబ్ధి

నవతెలంగాణ-పటాన్చెరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 35వేల మంది లబ్ధిదారులకు సబ్సిడీ అందించడం జరుగుతోందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, ప్రత్యేక అధికారి దేవూజ, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో పోషణ మాసం కార్యక్రమాలు



నవతెలంగాణ-పుల్కల్

అంగన్వాడీ సింగూర్ సెక్టార్ ఇన్చార్జి స్వరూప ఆధ్వర్యంలో మండలంలోని సింగూర్ అంగన్వాడి కేంద్రంలో పోషక మాస కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముందుగా బాలింతలకు శ్రీమంతం కార్యక్రమం చేపట్టారు. అనంతరం చిన్నపిల్లలకు అన్నప్రసాద కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాల్లో జోగిపేట ప్రాజెక్ట్ ఆఫీసర్ సీడీపీఓ ప్రియాంక పాల్గొని మాట్లాడుతూ.. ఆరు నెలల వరకు చిన్న పిల్లలకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఆరు నెలల తర్వాతనే అన్నప్రసన్న చేయాలన్నారు. పిల్లలకు మూడేండ్లలోపే అన్ని రుచులు తెలిసేలా చూసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీఓ ఆనంద మేరీ మాట్లాడుతూ.. మహిళలు ప్రెగ్నెన్సీగా ఉన్నప్పుడే మంచి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజన, పుల్కల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటచారి, యుపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్, సెక్రెటరీ రంగయ్య, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఛలో సంక్షేమ భవన్ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీలు రూ.2500కు పెంచాలని, డీఏహెచ్ హాస్టల్ విద్యార్థులకు ప్యాకెట్ మనీ రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23న చేపట్టనున్న ఛలో హైదరాబాద్ సంక్షేమ భవన్ను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సంగారెడ్డిలోని డిపార్ట్మెంట్ అటాచ్డ్ హాస్టల్లో కేవీపీఎస్ నాయకులు, విద్యార్థులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ.. సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో దళిత నిరుపేద విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని.. కానీ వారికి ఇప్పటికీ రూ.1250 ఇస్తున్నారని.. అవి ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. కాబట్టి రూ.2500కు మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. కాస్మోటిక్ చార్జీలు బాలికలకు రూ.500, బాలురకు రూ.300గా పెంచాలన్నారు. ప్యాకెట్ మనీ రూ.2000కు పెంచాలని డిమాండ్ చేశారు. సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు రెగ్యులర్ మెడికల్ చెకప్లు చేయాలని నిబంధనలున్నా.. అవి అమలుకు నోచుకోవటం లేదన్నారు. వెంటనే వాటిని సక్రమంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాలు నిర్వహించి.. గైడ్లు వంటివి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 23న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్లో విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివకుమార్, సహాయ కార్యదర్శి ప్రవీణ్, నాయకులు శ్రీనివాస్, రాజారత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 27న జరిగే ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలనిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచినా.. రాష్ట్ర, విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయట్లేదన్నారు. హాస్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని సొంత భవనాలుగా నిర్మించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ఛార్జీలను రూ.3 వేలకు పెంచాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని.. ప్రభుత్వ అండతోనే కార్పొరేట్ మాఫియా కోచింగ్ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్లు, ర్యాంకులు, ఆశ చూపి లక్షల రూపాయలు దండుకుంటున్నారన్నారు. ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ఫీజులు విపరీతంగా పెంచారు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో ప్రభుత్వ యూనివర్సిటీల్లో, కళాశాలలో పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఆయా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 27న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు , శ్రీను, విష్ణువర్ధన్, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మునిపల్లి



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవాం నిరసన చేపట్టారు. అనంతరం ఆఫీస్ సూపరింటెండెంట్ రామలింగంకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెలించాల న్నారు. అలాగే ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, ఐడి కార్డ్స్ ఇవ్వాలన్నారు. సబ్బులు, సరుకులు, నూనెలు, బూట్లు, చెప్పులు, ఏడాదికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, మునిపల్లి మండల అధ్యక్షులు ఇస్మాయిల్, కార్యదర్శి విట్టల్ గౌడ్, రవి, యాదమ్మ, నగేష్, ప్రభాకర్, నవీన్, బిక్షపతి, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.15 కోట్లతో అమీన్పూర్ నుంచి వాణినగర్ రహదారి నిర్మాణం

- అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ పాండురంగారెడ్డి
- విస్తరణ పనుల పరిశీలన..

నవతెలంగాణ-అమీన్పూర్



రూ.15 కోట్ల నిధులతో అమీన్పూర్ నుంచి వాణినగర్ వరకు నూతన రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే.. అమీన్పూర్ నుంచి వాణినగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ, పీజీఆర్ కాలనీ, మాధవపూర్ హిల్స్ తదితర కాలనీలకు నేరుగా రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు శేఖర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ

నవతెలంగాణ-న్యాల్కల్



మండలంలోని న్యాల్కల్, బసంతపూర్, రేజింతల్, రామ్తీర్థం, హద్నూర్ గ్రామాల్లో సబ్సిడీ గ్యాస్ పత్రాలను నేరుగా లబ్ధిదారులకు సెక్రెటరీలు బుధవారం పంపిణీ చేశారు. ఆయా సెక్రటరీలు ధనరాజ్, లక్ష్మి అరుణ జ్యోతి, కృష్ణ ప్రతాప్ రెడ్డి, వివిధ గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, అబ్బాస్ తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించుకుంటే చర్యలు తప్పు

- ఆస్పత్రి తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ సృజన



నవతెలంగాణ -కౌడిపల్లి

డాక్టర్లు, సిబ్బంది ఖచ్చితంగా ఆసుపత్రిలో సమయపాలన పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని నర్సాపూర్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ సృజన హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి సిహెచ్ సి ఆస్పత్రిని తనిఖీ చేసి పరిశీలించారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించకుండా ప్రతి ఒక్కరూ మర్యాదపూర్వకంగా వైద్యం చేస్తూ ఎప్పటికప్పుడు రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలన్నారు. ఎవరైనా సాకులు చెబుతూ డుమ్మాల పేరిట పర్మిషన్ లేకుండా రిజిస్టర్‌లో సంతకాలు పెట్టి వెళ్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయన్నారు. గ్రామీణ పేద ప్రజలు ఎంతోమంది ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకుని వస్తున్నందున మంచి వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాసరావు



నవతెలంగాణ- కొల్చారం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో నా మొక్క, నా బాధ్యత అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి ఆవరణలో మొక్కలు పెంచి సామాజిక బాధ్యతగా సంరక్షించాలన్నారు. అలాగే డీఆర్డీఏ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీవో మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత సహి సేవ కార్యక్రమం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంటలో బుధవారం స్వచ్ఛతా సహి సేవా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే పరిసరాలు పరిశుభ్రతపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించామని ఎంపీడీవో రాజిరెడ్డి తెలిపారు. స్వచ్ఛత సహి సేవా కార్యక్రమం 17 నుంచి అక్టోబర్ 2వ తేది గాంధీ జయంతి వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ప్రశాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ పాల్గొన్నారు.

పని చేసుకోవడానికి వెళ్ళిన యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-చేగుంట

పని చేసుకోవడానికి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాలేదని స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్ఐ కేసు వివరాలను తెలుపుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంత సాగర్‌కు చెందిన మ్యాకల రాజు (35) మంగళవారం మధ్యాహ్నం 2 గం ప్రాంతంలో పని చేయడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో రాజు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద అతని ఆచూకీ కోసం వెతికారు. రాజు ఆచూకీ లభించక పోవడంతో అతని తమ్ముడు మ్యాకల నవీన్ కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం

- తహసిల్దార్ ముసాదిక్



నవతెలంగాణ చిలిపిచేడ్

ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని తహశీల్దార్ ముసాదిక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఏ సమస్యలు ఉన్న మండలానికి చెందిన ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .

మంచి ఉద్యమకారుడిని కోల్పోయాం

- మఠం బిక్షపతి



నవ తెలంగాణ టేక్మాల్

ఉద్యమకారులను కోల్పోవడం దురదృష్టకరమని మాజీ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి అన్నారు. టేక్మాల్‌లో ఇటీవల అకాల మరణం చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు గుమ్మడి జగన్ కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించి ఓదార్చినారు. బిఆర్ఎస్ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయింద బిక్షపతి అన్నారు.అలాగే తన వంతుగా మృతుని కుటుంభానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింత స్వప్న జిల్ల యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్. మాజీ ఎంపిటిసి కమ్మరి సిద్దయ్య, మాజీ నీటిసంఘం చేర్మేన్ శ్రీధరరెడ్డిమాజీ డైరెక్టర్ గోవింద్ చారి, సుబెదర్ సలావుద్దీన్, సత్యానారాయణ, సుధాకం, డాక్టర్ సాయి, రామారావు, విష్ణు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలి




- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


నవతెలంగాణ - హవేలి ఘనాపూర్

గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో డిపిఓ యాదయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే 21వ తేది వరకు అభ్యంతరాలు సంబంధిత ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేయాలన్నారు 21వ తేది తరువాత ఎటువంటి అభ్యంతరాలని స్వీకరించబోమని తెలిపారు. మండల స్థాయి లో కూడా తేదీ.19వ తేదిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీల నందు తుది ఓటర్ల జాబితాను 28వ తేదిన ప్రచురణ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పొలిటికల్ పార్టీ నిధులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహ్మద్ పీర్ బాబాన్ షా వలీ ఉర్సు ఉత్సవాలు



ఒంటెలు ,గుర్రాలపై పీఠాధిపతిని ఊరేగింపు.... గంధం (సందల్)తో దర్గా వద్ద ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-పుల్కల్ : కుల మతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవలలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని దర్గా పీఠాధిపతి మహమ్మద్ అబిద్ హుస్సేన్ సత్తారుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని సింగూర్ గ్రామంలోని దర్గా వద్ద గత రెండు రోజుల గా హజారత్ మహమ్మద్ బాబాన్ షా వలీ (ర.హ) దాదా హజాద్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో చేరుకొని పూజలు చేశారు. పీఠాధిపతి ఇంటి నుండి గంధం (సందల్) ఒంటెలు, గుర్రాల పైన ఉంచి, పీఠాధిపతిని గుర్రంపై కూర్చోబెట్టి బ్యాండ్ మేళాలతో గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. భక్తులతో కలసి రోజ్ వాటర్, గులాబీ పువ్వులతో దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించగా 12 టీములు పాల్గొన్నాయి. విజేతలకు ప్రథమ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అన్న సాగర్ పీఠాధిపతి హజ్రత్ సూఫీ షా మహమ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జాహిద్ హుస్సేన్ ఖాద్రీ సత్తార్ సాహెబ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, ముఖారాం షా నక్ష్ బంధి సాహెబ్, సయ్యద్ జహంగీర్ (నాథ్ ఖా), సూఫీ మహమ్మద్ జమీర్ సత్తరి ఖాద్రి, ఫక్రుద్దీన్, సయ్యద్ అజ్మత్, సయ్యద్ ఖయ్యూం ఖాద్రి, నసీరుద్దీన్, షాహేద్, నఖీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యా బోధనకు ఆదర్శం అంగన్వాడి కేంద్రాలు

- పిల్లలు చెప్పిన పద్యాలకు ముగ్ధుడైన కలెక్టర్
- ఉత్తమ బోధనకు అంగన్వాడి సెంటర్ టీచర్‌కు సన్మానించిన







నవతెలంగాణ -పాపన్నపేట

నాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్యా బోధన, క్రమశిక్షణకు ప్రతిరూపాలు మెదక్ జిల్లా అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్‌లను పరిశీలించారు. నంతరం గ్రామ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అంగనవాడి పిల్లల సామర్థ్యాలు స్వయంగా పరిశీలించామన్నారు. ఉత్తమ విద్యాబోధన అందించిన అంగన్వాడి టీచర్‌ను, ఆయాను సన్మానించి అభినందించారు. ,అంగన్‌వాడీలో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు, మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ గ్రామాల సచ్చతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి

- దళిత సంఘాల నాయకుల డిమాండ్



నవ తెలంగాణ-వెల్దుర్తి

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఉమ్మడి మాసాయిపేట్, వెల్దుర్తి మండలాల దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూల మాలలు వేశారు. శివంపేట మండలం కొంతానపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అన్ని దేశాల్లో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి సంబరాలు చేస్తుంటే దుండగులు దుస్సాహనికి ఒడిగట్టడం మూర్ఖత్వమన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు ఎంతటి వారైనా సరే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ కృష్ణ రమేష్ వెల్దుర్తి అంబేద్కర్ క్యారియర్ నాయకులు ఉన్నారు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-పాపన్నపేట

మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని డి.ఆర్.డి.ఏ పీడీ శ్రీనివాస్ ఆకాంక్షించారు. పాపన్న పేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 16వ సర్వ సభ్య సమావేశం అధ్యక్షురాలు యస్. భవాని అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ నెలకు కనీసం రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయాన్ని సంపాదించేలా చూడాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ సంఘాలకు పిడి ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో గత సంవత్సరంలో మండల సమాఖ్య సాధించిన ప్రగతి నివేదికలు సభకు సమర్పిం చారు. ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు జరిగిన ప్రగతి అలాగే రాబోయే సంవత్సరం చేపట్టబోయే కార్యక్రమాలు " నా మొక్క నా భాధ్యత" గా స్వయం సహాయక సంఘాల మహిళాలు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి దానిని వచ్చే మూడు సంవత్సరాలు కాపాడి సమాజానికి ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి మండల ఎంపిడిఓ విష్ణువర్ధన్ రెడ్డి, తహశీ ల్దార్ సతీష్ కుమార్, జిల్లా డి. పి. యం కెనడి, సీసీలు యాదయ్య, సాయిలు, శివరంజని, రాజు చోటేమియా 37 గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

మహిళా సంఘాలతో 7వ సభా సమావేశం



నవతెలంగాణ-నార్సింగి

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డీపీఎం ప్రకాష్ ఆధ్వర్యంలో 7వ సభా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సం.గాను పలు అంశాలపై ప్రణాళికను రూపొందించారు. నిర్వాహకులు సంఘాల సభ్యురాళ్ళతో ప్రణాళిక వివరాలను తెలుపుతూ సంఘాల బలోపేతంలో భాగంగా వంద శాతం మహిళలు పొదుపు సంఘాలలో చేరేలా చూడాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టడం, మధ్య పాన నిషేధం, మూఢ నమ్మకాలు నిర్మూలన, మహిళలపై అత్యాచారాల నిరోధానికి అవగాహన సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న బకాయిలను వంద శాతం వసూలు అయ్యేలా కార్యాచరణ ప్రణాళిక చేయాలని, బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి రుణాల పంపిణీల లక్ష్యం వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేసి ప్రతి వీఓకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ గ్రాంట్ అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఎపిఎమ్ అశోక్, సీసీలు శంకర్ యాదవ్, సుల్తానా, సంఘాల అధ్యక్షురాలు మైలారం అనిత, సహాయక సంఘాల సభ్యురాళ్ళు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంకట్రావుపేటకు తరలించాలి



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కౌడిపల్లి మండలం వెంకట్రావుపేటకు తరలించాలని గ్రామస్తులు, నాయకులు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చుట్టుపక్కల ఉన్న పది గ్రామాలతో పాటు అనేక తండాల ప్రజలు కౌడిపల్లికి వైద్యం కోసం రాలేకపోతున్నారన్నారు. వెంటనే కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంకట్రావుపేటలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులు సైతం ఆస్పత్రికి వెళ్లక ఇబ్బందులు పడుతున్నారని వెంకట్రావు పేటలో నిరుపయోగంగా ఉన్న ఫారెస్ట్ ఆఫీసులోకి తాత్కాలికంగా హాస్పిటల్‌ను తరలించి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రోగులు అత్యవసరం ఉంటే నర్సాపూర్, కౌడిపల్లి 15 కిలోమీటర్ల దూరం వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. వెంకట్రావు పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సౌకర్యంగా వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా, కౌడిపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు, దుర్గయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, రామా గౌడ్, వీరేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ గ్రామస్తులు ఉన్నారు

మొక్కలు నాటిన జి.యం.ఆర్. వరలక్ష్మి ఫౌండేషన్ నిర్వాహకులు



నవతెలంగాణ-తూప్రాన్

జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ వేస్ లిమిటెడ్, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద మొక్కలు నాటారు. జి.యం.ఆర్ హైవేస్ సీఈవో అరుణ్ కుమార్ శర్మ, జి.యం.ఆర్ హైవేస్ ఓ అండ్ ఎం హెడ్ శంకర్ గణేశన్‌లు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ మనం నాటిన మొక్కలుమన జ్ఞాపకంగా వుంటయాన్నారు. మియావాకి ప్లాంటేషన్, వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించిన జి.యం.ఆర్ సిబ్బందిని, ఫౌండేషన్ వారిని అభినందించారు. శంకర్ గణేశన్ మాట్లాడుతూ ఒక చెట్టు రోజుకు ఇద్దరు మనషులకు సరిపడే ఆక్సిజన్‌ను విడుదలచేస్తుందన్నారు. ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ చెట్లు ప్రతి జీవికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆహారాన్ని అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్స్ పరందామాన్, లక్ష్మణ్ రావు, హెచ్.ఆర్ సతీష్ కుమార్ పట్నాయక్, రక్ష ఏ ఎస్ ఓ చరణ్ కుమార్, ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ కూడిపూడి, రక్ష సిబ్బంది పాల్గొన్నారు.

ఏటీఎం కార్డులను మార్చి రూ.80 వేలు చోరీ

- ఏటీఎంలో దగ్గర అమాయకులను మోసం చేస్తున్న యువకుడు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని ఏటీఎంల దగ్గర నిలబడి అమాయక సామాన్య ప్రజలు ఏటీఎంలోకి వస్తే వారికి మాయమాటలు చెప్పి వారి ఏటీఎంలను మార్చుకొని డబ్బులు డ్రా చేస్తున్న యువకుడిని తూప్రాన్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు.తూప్రాన్ మండలం ధాతర్ పల్లి కి చెందిన చింతల నర్సింలుకు చెందిన ఎటిఎంను కొట్టేసిన దుండగుడు రూ.50 వేలు డ్రా చేశాడు. తన అకౌంట్ నుంచి డబ్బులు విత్ డ్రా చేయడంతో నర్సింలు పోలీసులను ఆశ్రయించాడు. విచారణ ప్రారంభించిన పోలీసులు నిందితున్ని పట్టుకొని దర్యాప్తు చేస్తున్నారు. వీరితోపాటు మరొకరి డబ్బులు కూడా నిందితుడు విత్ డ్రా చేసినట్టుగా పోలీసులు గుర్తించారు. తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్, దాతర్ పల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి సుమారుగా రూ.80 వేలకు పైచిలుకు డబ్బులు విత్ డ్రా చేసినట్లుగా బాధితులు విలపిస్తున్నారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా గంగాల రమేష్





నవతెలంగాణ-తూప్రాన్

పిఆర్టియు టిఎస్ తూప్రాన్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గంగాల రమేష్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షులు రమేష్ గంగాల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గత మూడు సంవత్సరాలుగా మండల శాఖ చేపట్టిన కార్యక్రమాలు సభ్యులకు నివేదిక రూపంలో ప్రధాన కార్యదర్శి అందించారు. నూతన కార్యవర్గ ఎన్నికకుగాను ఎన్నికల అధికారిగా విచ్చేసిన శివ్వంపేట మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలను చేపట్టారు. నూతన మండలం కమిటీ అధ్యక్షులుగా రమేష్ గంగాల, ప్రధాన కార్యదర్శిగా సంగిడి శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా సంభారం ప్రకాష్, మహిళా ఉపాధ్యక్షురాలుగా మాదాను ఝాన్సీ రాణి, కార్యదర్శిగా అన్నపు శ్రీధర్, అవుసుల శ్వేతా కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా సీనియర్ నాయకులు షేక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీధర్ రావు, శ్రీనివాస్ రావు, హనుమంతరావు, భూపతిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, కొండల్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, నర్సాగౌడ్, సురేష్, ప్రశాంత్, సురేష్ కుమార్, నాగేశ్వరరావు, గురివి నాయుడు, శివకుమార్ ,మీనాజుద్దీన్, సుధాకర్, మహిళా ఉపాధ్యాయులు సుజాత, ఉమాదేవి, రాణి, శిల్పా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

- ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి





నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీలపై దాడులు మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం, రాష్ట్రంలో, దేశంలో ఇంకా ఎస్సీలపై కులవివక్షత కొనసాగుతుందని మనకు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కాబట్టి పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యం వహించకుండా గ్రామాలలో జరుగుతున్న దాడులపై మరి అణిచివేతలపై పిటిషన్ ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేసి నేరస్తులను రిమాండ్‌కు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి వాటిపై పోలీసు యంత్రాంగం ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. దుండగులోని కస్టడీలోకి తీసుకోలేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ జ్ఞానశీలి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్య తప్ప మరొకటి కాదన్నారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇలాంటివి జరగటం అంబేద్కర్ భావాజాలన్ని అర్థం చేసుకోలేకపోవడమేనన్నారు. అంబేద్కర్ ఒక కులానికో, మతానికో నాయకుడు కాదనీ సమాజంలో ఉన్న అన్ని వర్గాల కొసం పనిచేసిన గొప్పనాయకుడన్నారు. ప్రభుత్వ యంత్రాంగం నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి దుబషి సంజీవ్, బండారి ఎల్లయ్య, సిద్ధ రాములు, వినోద్, యోహాన్,తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లేష్, రాము





నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేట ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షునిగా బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా పటేరి రాము లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రామాయంపేటలో జర్నలిస్టుల జేఏసీ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షునిగా మర్కు నగేష్, కోశాధికారిగా రాగి లింగం, సహాయ కార్యదర్శిగా తుజాల శ్రీనివాస్ గౌడ్, సలహాదారులుగా డీ.జీ శ్రీనివాస శర్మ, అమరేందర్ రెడ్డి, మద్దెల సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్నుకున్న తోటి జర్నలిస్టులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట ప్రభాకర్, పూడెం దేవరాజు, రామారపు యాదగిరి, బల్ల యాదగిరి, బొంతల సత్యనారాయణ, కర్రే నరేందర్, రమేష్ గౌడ్, తుడుం పెంటయ్య, నారాయణలు ఉన్నారు.

నేడు ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

- ఎంపీడీవో శేషాద్రి



నవతెలంగాణ - తూప్రాన్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ ఎన్నికలు, ఓటరు జాబితాపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శేషాద్రి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లోని రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం 19వ తేదిన ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ చేసిన ఓటర్ల జాబితాపై సలహాలు, సూచనల గురించి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరుకా వాలని ఎంపీడీవో శేషాద్రి కోరారు.

మతం కన్నా భక్తి గొప్పది..?






నవ తెలంగాణ-టేక్మాల్

మతం కన్నా భక్తి, నమ్మకం గొప్పదని టేక్మాల్ గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు మహమ్మద్ మతిన్ నిరూపించారు. మతిన్ పుట్టుకతో ముస్లిం యువకుడు ఆచార వ్యవహారాలను ముస్లిం సాంప్రదాయ ప్రకారమే పాటించే నికార్సయిన ముస్లిం. కానీ 2008 సంవత్సరంలో వినాయకుని లడ్డు వేలంపాటలో మొదటిసారిగా రూ.5,500కు కొనుగోలు చేశానని ఆయన తెలిపారు. గణపతి చేతిలోని లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న నాటి నుంచి అదృష్టం కలిసి వచ్చిందన్నారు. వ్యాపార రంగంలో పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు ఆర్జిస్తున్నానన్నారు. 2008 సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం లడ్డూను కొనుగోలు చేస్తూ 2024 సంవత్సరంలో వేలంపాటలో రూ.60 వేలకు లడ్డును దక్కించుకున్నానన్నారు. బంధువులు, కుటుంబ సభ్యులు తనను ఎంతగానో ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ముస్లిం మతానికి చెందిన తాను హిందూ మత ఆరాధ్య దైవమైన గణపతి విగ్రహంలోని లడ్డూను కొనుగోలు చేయడం అందరూ ఆశ్చర్యంగా చూసినప్పటికిని, తనకు కలిసి వచ్చిందన్నారు. తాను బతికున్నంత వరకు లడ్డూను కొంటూనే ఉంటానన్నారు. తన పిల్లలకు సైతం ఈ ఆనవాయితీ నేర్పుతానని మతిన్ స్పష్టం చేశారు.

ఉన్నత పదవిపై స్వంత మండలానికి వచ్చిన తోటి విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-నార్సింగి

తమతో పాటు విద్యనభ్యసించిన తమ సహచర విద్యార్థి ఉన్నత చదువులు చదివి తిరిగి స్వంత ఊరికి ఉన్నత పదవిపై వచ్చినందుకు తోటి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వివరాలలోకి వెళితే వల్లభాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రాథోడ్ గతంలో నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 లో పదవ తరగతి చదువుకున్నాడు. అనంతరం మోహన్ ఉన్నత చదువులు చదివి మధ్యప్రదేశ్‌లో ఎస్బిఐ బ్యాంక్‌లో ట్రెనింగు పూర్తి చేసుకుని నార్సింగి పట్టణ కేంద్రంలోని ఎస్బిఐ శాఖలో అసిస్టెంట్ మేనేజర్‌గా భాధ్యతలు చేబట్టారు. తోటి విద్యార్థులు మోహన్ రాథోడ్‌ను ఘనంగా సన్మానించారు. తమ తోటి విద్యార్థి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుని సొంత మండలంలో ఉన్నత పదవిపై బాధ్యతలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, మల్లేష్, ఇమాన్, యాదగిరి, మునవ్వర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి




నవతెలంగాణ-కొల్చారం

డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం పైతర గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాడబోయిన పెద్ద శేఖర్ (38) రంగంపేట లోని ఓ ప్రైవేట్ రైస్ మిల్లులో ఆపరేటర్‌గా పనిచేసేవాడు. మంగళవారం రాత్రి విధులు నిర్వహించుకుని గ్రామానికి వచ్చిన శేఖర్ నిద్ర మత్తులో గ్రామంలోని పక్కనే ఉన్న డ్రైనేజీలో పడిపోయాడు. ఎవరు చూడకపోయే సరికి ఊపిరాడక చనిపోయినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు ఉన్నారు.

రుద్రారంలో పోస్టర్ కలకలం

- మావోయిస్టు జగన్ ఎన్ కౌంటర్కు నిరసన
- ఆకతాయిల పనేనంటున్న పోలీసులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

జిల్లా అక్బుర్పేట- భూంపల్లి మండలం రుద్రారంలో మావోయిస్టు పేర వెలసిన పోస్టర్ కలకలం సృష్టించింది ఇట్టి విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అటు పోలీసులను, ఇటు ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. ఇటీవల మరణించిన మావోయిస్టు జగన్ ఎనొకౌంటర్కు ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంటుందని అందులో హెచ్చరించారు. జగన్తో పాటు మరికొంతమంది మావోయిస్టులను కూడా మట్టుపెట్టారని అందులో ఆరోపించారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూల్యం చెల్లించక తప్పదన్నారు. కొందరు ఇన్ఫార్మర్లకు త్వరలోనే బుద్ధి చెబుతామని అందులో పేర్కొన్నారు. అయితే, ఇది ఆకతాయిల పనేనని, ఎలాంటి మావోయిస్టు కార్యకలాపాలు లేవని పోలీసులు తేల్చి చెబుతున్నారు. ఇందుకు సంబంధించి అనుమానితుడిగా గ్రామానికి చెందిన ఒక యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.

ఓపెన్ పది, ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్ 2024-2025 సంవత్సరంకై ఈ నెల సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల హెచ్ఎం వరదరాజు కోరారు. ఈ సందర్భంగా ఓపెన్ 10, ఇంటర్ ప్రవేశాల వాల్పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం. ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల నుంచి మధ్యలో బడి ఆపేసిన వారు చదువు పై మక్కువ కలిగి చదువుకు దూరం అయిన వారు. గృహిణులు పదోన్నతులు పొందాలనుకునేవారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్లు పొందేవారు పూర్తి వివరాలకై ఈ నంబర్లను సంప్రదించగలరు 9948250886 ,7893597519 ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ చంద్ర భాను, పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిక



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రమణ మాత్య సంఘము కార్యదర్శి కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వజ్రోజు శంకరచారి, బీఆర్ఎస్ సొసైల్ మీడియా నాయకులు కొలుపుల పరశురాములు, బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో బుధవారం చేరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి, తదితరులు ఉన్నారు..

విద్యార్థులే ఓటర్లైన వేళ



నవతెలంగాణ-తొగుట

ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర ఎంతో కీలక మైందని విద్యార్థులు గుర్తించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. ఉపేందర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం తొగుట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో బాలురకు, బాలికలకు వేరువేరు గా ప్రతినిధిలుగా విద్యార్థులు పోటీ పాల్గొన్నారని తెలిపారు. మాదిరి ఎన్నికలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఓటు ఎలా వినియోగించుకోవాలో తెలుసుకున్నారని అన్నారు. ఎన్నికల నిర్వహణను, సరియైన పద్ధతిలో ఓటు వినియోగించుకోవడం, బ్యాలెట్ బాక్సుల వినియోగం గురించి అర్థం చేసుకున్నారని వివరించారు. ఎన్నికల అధికారుల విధులను ప్రత్యక్షంగా చూశారని చెప్పారు. పోలింగ్ ఉదయం 10:30 గంటలకు నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉత్సాహంగా కొనసాగింద న్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించారు. విజేతల చేత ప్రమాణ స్వీకారం చేయించి నిజ మైన ఎన్నికలు జరిగిన విధానాన్ని చూసినట్లు ఉందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారని విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ప్రిసైడింగ్ అధికారిగా సాక్షిత, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిగా జి. అభిలాష్, ఎన్నికల అధికారులుగా అర్చన, అనూష, వైష్ణవి, శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వాలింటర్కు సొంతంగా జీతం అందజేత

- నెల జీతం రూ. 10వేలు అందజేసిన మాజీ కొండపోచమ్మ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నా విషయం తెలుసుకున్న కొండపోచమ్మ మాజీ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యవాలంటీర్ ను నియమించిన విద్యవాలంటీర్ జూపల్లి బంగారికి నెల జీతం రూ.10 వేలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు గ్రామంలో తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తున్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మధు, మాజీ ఉపసర్పంచ్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

ఎన్ఆర్ఐ పాలసీ అమలుపై హర్షం

- సీఎం చిత్రపటానికి గల్ఫ్ కార్మికుల పాలాభిషేకం



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్ఆర్ఐ పాలసీ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేయడంతో మండలంలోని గల్ఫ్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద గల్ఫ్ కార్మికులు అవగాహన వేదిక అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారించేల ప్రవాసీ ప్రజావాణీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని గల్ఫ్ కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- పిరమ్మద్ మృతి చెందడం బాధాకరం




నవతెలంగాణ-తొగుట

ప్రతి కుటుంబాన్నీ ఆప్యాయతగా మాట్లాడి గ్రామానికి మంచి సేవ చేసిన యండి పిరమ్మద్ మృతి చెందడం బాధాకరమని ఎల్. బంజేరుపల్లి మాజీ సర్పంచ్ మంజుల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం లింగాపూర్ గ్రామానికి చెందిన యండి పిరమ్మద్ అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదేళ్ల గ్రామానికి సేవచేసిన సమయంలో అందరితో కలివిడిగా వుండే వాడని గుర్తు చేశారు. వారి వెంట మ్యకల శ్రీనివాస్, వెంకయ్య గారి స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

దేశ ప్రజాస్వామ్య వ్యతిరేక పార్టీ బీజేపీ

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి ఆరోపణ
- రాహుల్ గాంధీపై తన్విందర్ సింగ్ వివాదాస్పద వాఖ్యలపై మండిపాటు
- కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పీఎం మోడీ, కిషన్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం



నవతెలంగాణ-బెజ్జంకి

భారత దేశ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పార్టీ బీజేపీ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ చేసిన వివాదాస్పద వాఖ్యలకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పీఎం నరేంద్ర మోడీ, తెలంగాణ బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు కిషన్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. రాహుల్ గాంధీపై తన్విందర్ సింగ్ చేసిన వివాదాస్పద వాఖ్యలపై పీఎం మోడి తక్షణమే స్పందించి పార్టీపరమైన వేటు వేయాలని లేనిపక్షంలో దేశ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పార్టీగా బీజేపీని బావిస్తామని రత్నాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయ ముట్టడిలో పాల్గొన్న సిద్దిపేట నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మెన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరి ప్రీతం ఆధ్వర్యంలో బీజేపీ స్టేట్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నట్లు సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్సీ నాయకులు పాల్గొనట్లు తెలిపారు. పోలీసులు తమను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషనులకు తరలించినట్లు తెలిపారు.

ఎవ్వరోస్తారో..చూస్తాం..!

- డబుల్ ఇండ్ల బాధితులకు బీఆర్ఎస్ శ్రేణుల బెదిరింపులు..
- ప్రభుత్వం మమ్మల్ని ఏమి చేయలేదంటూ హెచ్చరికలు...?
- మీరు ఎవరికీ చెప్పినా మీకిండ్లు రావు
- రెవెన్యూ అధికారుల చేతివాటంతో పేర్లు తొలగించారని ఆరోపణలు
- వివాదంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు
- పాదర్శకంగా ఇళ్ళు కేటాయించాలని విజ్ఞప్తి







నవతెలంగాణ-దుబ్బాక రూరల్

బల్వంతాపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో రెవెన్యూ అధికారులు 4 ఏళ్ళ క్రితం భూములు లేనోళ్లకు, భారీ వర్షాలకు కూలి ఇండ్లను కోల్పోయిన బాధితుల ఆర్థిక స్థితిగతుల్లేని వారి పేర్లు నమోదు చేసుకుని ఆ నివేదిక ప్రకారం ఇళ్లలో ఉండాలని మీరే అసలైన లబ్దిదారులంటూ చెప్యాల గడ్డకు చెందిన 10 మందిని గుర్తించి ఇళ్ళు కేటాయించారు. దీంతో వారంతా అక్కడే నివసిస్తూ కుటుంబ సభ్యులతో జీవనం సాగిస్తున్నారు. కూలీ నాలీ చేసుకుని బతికే పేద ప్రజలకు, ఆర్థికంగా వనరులు లేని సామాన్య ప్రజానీకానికి 4 ఏళ్ళ కిందట డబుల్ ఇళ్లను అధికారులు అందించారు. తాజాగా ఆ ఇండ్లపై కొందరు బీఆర్ఎస్ నాయకుల కండ్లు పడటంతో బడా నాయకుల అండతో నేడు అక్రమార్కులుగా మారుతూ ప్రజల్లో అపఖ్యాతి తేస్తున్నారని వాపోతున్నారు. గ్రామంలోని పలువురు పెద్దమనుషులు బీఆర్ఎస్ నాయకుల అనుచరులకు (ఆర్థికంగా డబ్బు,ఆస్తులు, భూములు పరపతి ఉన్నోళ్లు) రూ.2 లక్షలకే డబుల్ ఇళ్లను కేటాయించారాని అసలైన బాధితులు ఆరోపిస్తున్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల బెదిరింపులు..

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు బీఆర్ఎస్ హయాంలో 20 మంది లబ్దిదారులకు ఇళ్లను అధికారులు కేటాయించారు. గత నాలుగేళ్లగా నివాసం ఉంటున్న వారిని తాజాగా అధికారులు మీరు అనర్హులని వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదే అదునుగా భావించిన కొందరు బీఆర్ఎస్ శ్రేణులు గతంలో 10 మంది లబ్దిదారులను బెదిరింపులకు గురి చేస్తున్నారని వినికిడి. ఎవ్వరోస్తారో చూస్తాం.. ప్రభుత్వం మమ్మల్ని ఏమి చేయలేదంటూ హెచ్చరికలు జారీ చేసి మీరు ఎవరికీ చెప్పినా మీకిండ్లు రావు అధికారులే మా చెప్పు చేతల్లో ఉన్నారని పరోక్షంగా వాఖ్యలు చేయడం తీవ్ర దుమారంలేపుతోంది.

నాడు అర్హులం.. నేడేట్లా అనర్హులం...?

గత ప్రభుత్వం చెప్యాల గడ్డకు చెందిన10 మందికి బల్వంతాపూర్ గ్రామస్తులకు నాలుగేళ్ల క్రితం డబుల్ ఇళ్ళు ఇచ్చారు. అప్పటి రెవెన్యూ అధికారులు మా స్థితి గతులపై పూర్తి స్థాయిలో విచారించి గూడు లేని వారికి, భారీ వర్షాల కారణంగా కూలిపోయిన వారిని అర్హులని గుర్తించి ఇళ్ళు కేటాయించారు. నేడు ఇండ్లను కేటాయించిన రెవెన్యూశాఖ అధికారులు మళ్లీ ఆ ఇండ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని నిర్దాక్షిణ్యంగా మా పేర్లు తొలగించి కొత్తవారి పేర్లు చేర్చారు. నాడు మీరే అర్హులని ప్రకటించిన అధికారుల మాటలు నేడేట్లా అనర్హులని ఎలా చెబుతారు. అనర్హులకు ఇళ్ల కేటాయింపులో రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించి నచ్చిన వారి పేర్లు జాబితాలో నమోదు చేశారాని అసలైన లబ్దిదారులు వాపోతున్నారు. స్వయనా జిల్లా స్థాయి అధికారులే తమ గ్రామంలో విచారణ చేపట్టి ఇళ్ల పంపకాలు జరపాలని బల్వంతాపూర్ గ్రామ నిరుపేదలు డిమాండ్ చేస్తున్నారు.

-అర్హులైన తమకే ఇళ్ళు కేటాయించాలి

- అసలైన లబ్ధిదారులు

గ్రామంలో నిర్మించిన డబుల్ ఇళ్లలో నివాసం ఉంటున్నా తమని అధికారులు 18 వరకు ఖాళీ చేయాలని ఆదేశించడంతో తాము ఎక్కడికి వెళ్లాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో గత నాలుగేళ్ళ క్రితం కేటాయించిన అసలైన లబ్దిదారులు ఉన్నామని, తమని బయటకెల్లాలని అధికారులు ఆదేశించిన డబుల్ ఇళ్ల మెట్ల పక్కనే ఇళ్ళకోసం పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో అన్నిరకాలుగా విచారణ చేపట్టి అర్హులైన తమకు ఇళ్ళు కేటాయించాలి. గత నాలుగేళ్లుగా ఈ ఇండ్లు తమవేనని ఆశతో జీవిస్తున్నామని అంటున్నారు. తాజాగా అధికారులు కొత్తవారికీ కేటాయిస్తే మాకు దిక్కేవరూ, మాలాంటి పేద ప్రజలకు న్యాయం చేసేదేవరంటూ వారిలోవారే మదనపడుతున్నారు.

ఎవరికియ్యమంటారు.. ఆవేదనలో లబ్దిదారులు....?

గత ప్రభుత్వ హయాంలో 20 మందిని అర్హులుగా గుర్తించి బల్వంతాపూర్లో ఇళ్ళు లబ్దిదారులకు అందజేశారు. ఐతే చెప్యాల గడ్డకు చెందిన బల్వంతాపూర్ గ్రామ నిరుపేద ప్రజలు గతంలో తమకు ఇళ్ళు కేటాయించిన ఇళ్లను కొత్తగా వచ్చిన ఎమ్మార్వో వెళ్లాలంటూ హుకుం జారీ చేశారు. గ్రామంలో కిరాయి ఇళ్ళు లేని పరిస్థితి, కూలిన ఇంటి స్థలంలో నిర్మించుకునే స్తొమత లేదని మాకే కేటాయించాలని కలెక్టర్ కార్యాలయంలో, దుబ్బాక ఎమ్మార్వోకి వినతి పత్రాలు అందించారు. ఐతే తాజాగా గతంలో ఉన్న 20 మంది లబ్దిదారులతో పాటు కొత్తగా 20 దరఖాస్తులు వచ్చాయి. మేం ఎవరికీయ్యాలంటూ ఆ పేదప్రజలపై అధికారులు గుర్రవడంతో అసలు లబ్దిదారులు ఆవేదన వెళ్లగక్కుతున్నారు. అధికారులు ఈ ఇళ్ల పంపిణిలో అర్హుల జాబితా పారదర్శకంగా ఎంపిక చేస్తారా లేక డబ్బులు ఇచ్చిన అనర్హులకు కేటాయిస్తారా అన్న సందేహం తీరాలంటే వేచి చూడాల్సిందే.

యాసంగి వరకల్లా నీటి గోస లేకుండా చేయాలి

- ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలి
- ప్రధాన, ఉప కాలువలను పూర్తి చేయాలి
- నీటి పారుదల అధికారుల సమీక్ష సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి/దుబ్బాక

యాసంగి వరకల్లా దుబ్బాక నియోజకవర్గం లో సాగునీటి గోస లేకుండా చర్యలు తీసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు కాటకాల మూలంగా దుబ్బాక నియోజకవర్గంలో రైతుల జీవితాలు ఆగమాయ్యాయని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేయడానికే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందన్నారు. నేడు ప్రాజెక్టుల్లో నిండా నీళ్ళు ఉన్నాయని, వాటిని ప్రతి ఎకరాకు అందించేలా ప్రధాన, ఉప కాలువలను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది రోజుల్లోనే నియోజకవర్గంలోని కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలని కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. శంకరంపేట కాలువకు సంబంధించి అహ్మద్ షా పూర్, ఇబ్రాహీంపూర్, వల్లూరు వద్ద అటవీ నుంచి వెళ్లే కాలువ నిర్మాణం కోసం అటవీ శాఖ వారు సహకరించాలని కోరారు. ప్రధాన కాలువలు, ఉప కాలువల కోసం పలు ప్రాంతాల్లో రైతులు అడ్డుకుంటున్నారని, దయచేసి సాటి రైతులకు సాగునీటి సౌకర్యం కోసం సహకరించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పెద్దలు, రైతులు కాలువ నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. చాలా గ్రామాల్లో పాత పరిహారం కోసం రైతులు ఒప్పుకోవడం లేదని, చెక్కులు తీసుకోవడం లేదని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం ఉన్న పరిహారం అందేలా చూడాలన్నారు. ఉప కాలువలకు భూసేకరణ కోసం రెవిన్యూ అధికారులు యుద్ధప్రాతిపాధికన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన కాలువలు పూర్తి అయినప్పటికీ ఉప కాలువలు నిర్మించకుంటే చెరువు కుంటల్లోకి, పొలంలోకి సాగునీళ్ల అందించే అవకాశం ఉండదన్నారు. కాలువల నిర్మాణంకు తీసుకోవాల్సిన చర్యల గుర్తుంచి అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈలు బుచ్చయ్య, జీవన్, నరేష్, బాలకృష్ణ, ఏఈలు ప్రసాద్, ప్రదీప్ రెడ్డి, ప్రకాష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

భాషా బీడీ కంపెనీ మూసేస్తే బీడీ కార్మికుల బతుకులు అగమ్యగోచరం

- హెచ్ఎంఎస్ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎంతో మంది మహిళలకు జీవనాధారమైన భాషా బీడీ కంపెనీని మూసివేస్తే కార్మికుల బతుకులు అగమ్య గోచరంగా మారుతాయని హెచ్ఎంఎస్ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు దారి చూపకుండా కంపెనీని మూసివేస్తే కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద భాషా బీడీ కంపెనీని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ హెచ్ఎంఎస్ బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బీడీ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. భారీ సంఖ్యలో బీడీ కార్మిక మహిళలు కార్యాలయం వద్దకు ర్యాలీగా వచ్చి కార్యాలయం ఎదుట బైఠాయించారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేస్తామని చెప్పడంతో కార్మికులు ధర్నా విరమించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఇదారి మల్లేశంతో కలిసి రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నఫలంగా కంపెనీని మూసివేస్తున్నామని రాజీనామా చేయండి అని భాషా కంపెనీ యాజమాన్యం కార్మికులపై ఒత్తిడి తేవడం సరికాదన్నారు. చట్ట ప్రకారం వారికి అందాల్సిన లబ్ధిని అందించాకే కంపెనీ తరలించుకోవాలన్నారు. తెలంగాణ ప్రాంతంలో లేబర్ చార్జీలు ఎక్కువ ఉండడంతో పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలకు కంపెనీని తరలించకపోవాలని చూస్తున్నారూ తప్ప, కంపెనీ లాస్లో లేదని నివేదికలు చెబుతున్నాయన్నారు. ఇప్పటికైనా భాషా బీడీ కంపెనీని కొనసాగించాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం యాజమాన్యంతో కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి లక్ష్మణ్, బీడీ కార్మికులు, టేకేదారులు, కమిషన్ ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారమే సీఎం అభిమతం

- ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారానికి ఐకాన్గా నిలిచిందని గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ కాంగ్రెస్ ఆదేశాలతో గల్లీకో మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రుణమాఫీ ఎగగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి గల్లికో నాటిక ఆడుతున్నాడని ఆయన విమర్శించారు. 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయవలసిందిగా కేవలం 17 లక్షల మందికి రుణమాఫీ చేసి చేతులు దులుపేసుకున్నారని మరో 10 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎగనామం పెట్టేందుకు బీ ఆర్ ఎస్ పార్టీ పై విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇచ్చే డబ్బులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా, రైతు బీమా అడ్రస్ లేకుండా పోయినట్లు ఆయన అన్నారు. రియాల్టీలకు, అవకాశాలు ఇచ్చి పేదలకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గీత చేనేత కార్మికులకు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చింది గుర్తుందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మతిస్థితం లేకుండా మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్ట లేకపోయింది అన్నారు. హామీలను ఇచ్చి మాట మార్చినట్లు ఆయన పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు వెదురు వస్తువులు మేలు చేస్తాయి

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

పర్యావరణ పరిరక్షణకు వెదురుతో తయారైన వస్తువులు ఎంతో మేలు చేస్తాయని, ప్లాస్టిక్ వస్తువుల బదులు వెదురు వస్తువులను ప్రజలు వాడాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేట జిల్లా మహేంద్ర మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా పాత బస్టాండ్ వద్ద వెదురుతో తయారుచేసిన వస్తువుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. చైర్ పర్సన్ స్టాల్ను ప్రారంభించి మాట్లాడుతూ మన జీవితంలో పుట్టుక నుంచి చావు వరకు వెదురు వస్తువులు ఉపయోగపడతాయన్నారు. సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మేదరి కులస్తులకు సుమారు రూ.కోటి వరకు రుణాలను మాఫీ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా తమ కులాన్ని ఆదుకోవాలని కోరారు. సిద్దిపేటలో ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, వెదురు బొంగులతో అనేక వస్తువులను తయారు చేయడానికి ఈ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగ నిర్వహించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ వర్మ, బోయ వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు రాములు, సుధాకర్, బలిజ సమాజం జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రశాంత్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిందం రాజమల్లయ్య, వీరభద్రయ్య జిల్లా అధ్యక్షులు శంకర్, వివిధ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

తాత్కాలిక ఆనందం కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దు..!

- యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దు
- హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తాత్కాలిక ఆనందం కోసం యువత మత్తు పదార్థాలకు బానిసలై నిండు జీవితాన్ని కోల్పోవద్దని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని సివి రామన్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుకు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందన్నారు. ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడ్కైన ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించినా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కయిత నారాయణరెడ్డి, అధ్యాపకులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17న బానిస సంకెళ్ళ విముక్తి

- హుస్నాబాద్లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు బానిస సంకెళ్ళ నుంచి విముక్తి పొందిన రోజు అని హుస్నాబాద్ పీసీసీ సభ్యులు కెడం లింగమూర్తి అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా పాలన కార్యక్రమం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపాల్ కార్యాలయంలో...

ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత, వార్డు కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబెర్స్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు చింతమడక విద్యార్థినీల ఎంపిక



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు చింతమడక విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట డిగ్రీ కళాశాలలో జరిగే జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో పాఠశాల విద్యార్థులు దుంపటి రుక్మిత అండర్ -14, 80 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, జెళ్ళ అవంతిక 3 వేల మీటర్ పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ నెల 19న, 20న తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్ వెంకటస్వామిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, అజీజ్, సత్తయ్య, రాందాస్, తదితరులు ఉన్నారు

దోమలతోనే ఆరోగ్య సమస్యలు



నవతెలంగాణ-జగదేవపూర్

స్వచ్ఛత హే సేవా 2024 కార్యక్రమలో భాగంగా జిల్లా కలెక్టరు అదేశాల మేరకు స్వచ్ఛ స్వభావం - స్వచ్ఛ సంస్కారం అనే నినాదంలో భాగంగా బుధవారం జగదేవపూర్, దౌలాపూర్ గ్రామాల్లో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దౌలాపూర్ గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చెయడం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు మలాథియాన్ మందు స్ప్రే చెయడం జ్వరం సర్వే చేయడం , దౌలాపుర్, కస్తూరిబా పాటశాలలో పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత , గురించి వివరించటం , సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించటం జరిగింది . స్వచ్ఛత హే సేవ 2024 స్వచ్ఛ స్వభావం - స్వచ్ఛ సంస్కారం అనే నినాదం పై పిల్లలచే ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దౌలాపుర్, జగదేవపూర్ ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ జితెందర్ రెడ్డి , ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్గా శకుంతల



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్గా కె.శకుంతల, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులను చురుకైన విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల బలోపేతానికి ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లి దండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలి



- షీ టీమ్, ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన
- చెడు వ్యసనాలకు భానిస కావద్దు ఎస్సై అభిలాష్

నవతెలంగాణ-కోహెడ

యువత గంజాయి, డ్రగ్స్‌లాంటి మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసకావద్దని ఎస్సై అభిలాష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కమీషనర్ ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు మహిళల చట్టాలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశలో చెడు వ్యసనాలకు భానిసకాకుండా ఏకాగ్రతతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అపరిచిత వ్యక్తులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. షీ టీమ్స్ ప్రాముఖ్యత, నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు, సోషల్ మీడియా, సైబర్ సెక్యూరిటీ, డయల్ 100 ప్రాముఖ్యతపై వివరించారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేల నగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచు తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ ప్రిన్సిపాల్ యాదగిరి, అధ్యాపకులు , కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడి ఎన్నిక

నవతెలంగాణ-మిరుదొడ్డి






మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న కాటూరి శ్రీనివాసరావు రాష్ట్ర బాల్ బాడ్మింటన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ నెల 15 న బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలలో లో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన శ్రీనివాసరావు ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా,ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన యం.రాధికను కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా నుంచి వీరి ఎన్నిక పట్ల ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పీవీ రమణ, కార్యనిర్వహణ అధ్యక్షులు భైరయ్య,శ్రీనివాసరెడ్డి, పాషా, శరణప్ప, అసోసియేషన్ బాద్యులు, అసోసియేషన్ సభ్యులు, జిల్లా, సీనియర్ క్రీడాకారులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

జాన్ డియర్ ట్రాక్టర్ ఉచిత సర్వీస్ క్యాంపు

- బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్



సిద్దిపేట సాయి లక్ష్మీ ట్రాక్టర్ షోరూమ్ ఆధ్వర్యంలో జాన్ డియర్ ట్రాక్టర్ ఉచిత సర్వీస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రావు,సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న శనివారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద సర్వీస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సర్వీస్ క్యాంపులో ట్రాక్టర్ సంబంధించి ఏ సమస్య అయినా ఉచితంగా రిపేరు చేస్తారని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు జాన్ డియర్ ట్రాక్టర్‌నూ తీసుకొని రావాలని అన్నారు. ఈ క్యాంపును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కొరకు 9704151851, 8008204919,800820479 సంప్రదించాలని తెలిపారు.

నేటి నుంచి మండల స్థాయి ఎస్జీఎఫ్ గేమ్స్

నవతెలంగాణ-తొగుట


నేటి నుంచి మండల స్థాయి ఎస్జీఎఫ్ గేమ్స్ నిర్వ హిస్తున్నామని మండల విద్యాధికారి ఎస్ యాదవ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం తొగుట ఉన్నత పాఠశాల ఆవరణలో గురు, శుక్రవారం రెండు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గురువారం అండర్ 14, 17 బాలికలకు, శుక్రవారం 14,17 బాలురకు వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ పోటీలకు మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ఆయా పాఠశాలలో ఉన్న విద్యార్థులను పాల్గొనేలా చూడా లని అన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్ సెలక్షన్ ఈనెల 20 న 14ఏళ్ల నుంచి 17 ఏళ్ల బాలికలకు, 21న బాలురకు ఆటలు నిర్వహించనున్నట్లు మద్దూరు ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడ విభాగాలు ఖో -ఖో, వాలీబాల్, కబడ్డీ మూడు విభాగాల్లో బాల బాలికలకు వేరువేరు రోజుల్లో టోర్నమెంట్ కం సెలక్షన్ నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ మమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. వివరాలకు ఈ నెంబర్లకు 9989132656, 9000997100 సంప్రదించాలని ఆయన కోరారు

ఎంహెచ్‌డీ నూతన ఇంచార్జి ఎన్నిక

నవతెలంగాణ -ములుగు



సిద్ధిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామానికి చెందిన దళిత నాయకుడు బుధవారం మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) గజ్వేల్ నియోజక వర్గం ఇన్చార్జిగా నల్ల నరేందర్ ని నియమించడం జరిగింది. నూతన కమిటీల నిర్మాణం బలోపేతంలో భాగంగా ఈ నియామకం చేయడం జరిగింది. ఈ పదవి ద్వారా నల్ల నరేందర్ జాతి ఐక్యతకు కృషి చేయాలని మాదిగలు ఎదుర్కొంటున్న వివిధ అంశాల పరిష్కారానికి నియోజకవర్గస్థాయిలో పనిచేయాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండల కమిటీలు పూర్తి చేయాలని నల్ల నరేందర్ ను కోరారు. ఇన్చార్జిగా ఎన్నికైనందుకు నల్ల నరేందర్ మాదిగకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సునీల్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ పెరుమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుకంటి జనార్ధన్, ఎమ్మెస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తప్పెట్ల ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలు మాతరి రోజా రాణి, సిద్ధిపేట జిల్లా ఇంచార్జ్ కొమ్ముల సంపత్ ఉన్నారు.

బీటీ రోడ్డు మంజూరు చేయించాలని కొమ్మూరికి వినతి


నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని జాతీయ రహదారి వీరన్నపేట స్టేజి నుంచి చుంచనకోట గ్రామం వరకు 5 కిలోమీటర్ల రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయించాలని బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని వీరన్నపేట కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, మండల ఉపాధ్యక్షుడు బుడిగె శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు సూర్న శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టింటికి వెళ్ళిన భార్య తిరిగిరావడం లేదని భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-తొగుట



పుట్టింటికి వెళ్ళిన భార్య తిరిగిరావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాన్గల్ గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం ఎస్ఐ రవికాంతా రావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాముని రాజు (30) తన వ్యవ సాయ పొలం వద్ద గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం తన తండ్రి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. కాముని రాజుకు దాదాపు ఏడేళ్ల క్రితం కొముర వెల్లి మండలంలోని పోసానిపల్లి గ్రామానికి చెందిన భవాని (దివ్య) తో వివాహం జరిగింది. వివాహం జరిగిన వారి సంసారం కొద్ది రోజులు బాగానే కోన సాగింది. ఆ తర్వాత చిన్న చిన్న గొడవల కార ణంగా తన భార్య పుట్టింటికి వెళ్ళి పోయింది. దాంతో రాజు మద్యానికి బానిస అయ్యాడు. తన భార్య తిరిగి తన దగ్గరకు రాదేమోనని కలత చెంది జీవితం పై విరక్తి తో మంగళవారం రాత్రి 8 గంటలకు ఇంటి నుంచి తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి గుర్తు తెలియని పురుగుల మందు తాగి చనిపోయడని తెలిపారు. శవాన్ని పంచ నామ అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి కి తరలించారు. మృతుని తండ్రి కాముని ముత్త య్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్దుడి దృష్టి మళ్లించి రూ.10 వేలు అపహరణ

నవతెలంగాణ-బెజ్జంకి

బ్యాంకు నుంచి నగదు తీసుకుని వెళ్తున్న వృద్దుడి దృష్టి మళ్లించి రూ.10 వేలు గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకుపోయిన ఘటన బుధవారం మండల కేంద్రంలో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన లక్ష్మిపతి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని తన ఖాతా నుంచి రూ.20 వేలు మంగళవారం ఉపసంహరణ చేసుకుని వెళ్లిపోయాడు. గుర్తు తెలియని వ్యక్తి వృద్దుడి అనుసరించి పెన్షన్ మంజూరీ చేయిస్తానంటూ మాయమాటలు చెప్పి వృద్దుడి దృష్టి మళ్లించి రూ.10 వేలు నగదు అపహరించుకుపోయాడు. బాధిత వృద్దుడు బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లి తన గోడును వెల్లబోసుకుని జరిగిన తీరును వెల్లడించారు. నగదు అపహరించుకుపోయిన గుర్తు తెలియని వ్యక్తి అచూకి కోసం గాలింపు చేపట్టామని ఎస్ఐ క్రిష్ణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వివాహిత మృతి

నవతెలంగాణ-మర్కుక్




కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మర్కుక్‌లో బుధవారం చోటు చేసుకుంది..స్థానికుల ప్రకారం జగదేవపూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన అనూష (22)కు మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన అయ్యన్నగారి నవీన్ కు ఏడాది క్రితం వివహమైయింది. మంగళవారం కుటుంబ సభ్యులతో చిన్న గొడవ జరగడంతో ఇంట్లో పురుగుల మందు తాగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ములుగు మండల పరిధిలోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. పోస్టమార్టు నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మర్కుక్ ఎస్ఐ దామోదర్ కేసు నమోదు చేసుని దర్యాప్తు చేస్తున్నారు.

అభాగ్యుల ఇంట్లో వెలగని గృహ జ్యోతి

- జీరో బిల్లు రాక, బిల్లు చెల్లిస్తూ ఇబ్బందులు
- అవగాహన లోపంతో అవస్థలు

నవతెలంగాణ-వర్గల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన 'గృహజ్యోతి పథకం' కొందరు అభాగ్యుల ఇల్లలో వెలగడం లేదు. 200 యూనిట్లుకు తక్కువగా విద్యుత్ వినియోగించిన వారికి ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వార (జీరో బిల్) వర్తిస్తుంది. ఈ పథకం అమలులోకి వచ్చి నెలలు గడుస్తున్నా కొంతమందికి ఈ పథకం యొక్క లబ్ది పొందడం లేదు. వర్గల్ మండల వ్యాప్తంగా గృహ విద్యుత్ వినియోగదారులు 10449 ఉన్నారు. వారిలో దాదాపు 8 వేల మంది 200 యూనిట్ల కంటే తక్కువగా వినియోగించే వారు ఉన్నారు. ఈ 8 వేల విద్యుత్ కనెక్షన్లలో కొంత మందికి రెండు మీటర్లు ఉండడం వలన వారికి ఈ పథకం వర్తించదు. మిగిలిన వారికి ప్రస్తుతం సరిగ్గా గృహజ్యోతి పథకం వర్తించడం లేదు. కొంతమంది 'ప్రజాపాలన దరఖాస్తు' స్వీకరణ సమయంలో సరైన వివరాలు నమోదు చేయకపోవడం, సర్వీస్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వలన, ఒంటరిగా ఉంటున్న వృద్ధులకు, నిరక్షరాష్యులకు, కొంతమందికి సరైన అవగాహన లేక దరఖాస్తులు ఇవ్వకపోవడం వలన వారు 'గృహజ్యోతి పథకం' కి దూరమవుతున్నారు.

వర్గల్ మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 1028 మంది గృహజ్యోతి పథకం కోసం యూఎస్‌సీ నెంబర్ (యూనిఫైడ్ సర్వీస్ కనెక్షన్ నెంబర్) సవరణ కి దరఖాస్తు చేసుకున్నారు. చేసుకున్న వారిలో కొంతమందికి సవరణ చేయడం వలన గృహ జ్యోతి పథకం లబ్ది పొందుతు న్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, సరైన అవగాహన లేకపోవడంతో దరఖాస్తు చేసుకోలేక పోతున్నారు. సవరణ కోసం దరఖాస్తు చేసుకోవటానికి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ప్రత్యేక కౌంటర్ దగ్గరకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వృద్ధులకు సహాయకులు ఎవ్వరు లేకపోవడంతో దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. అందరికీ ఉచిత కరెంట్ వస్తుంది. మాకే రావడం లేదని వృద్ధులు మానసిక ఆందోళనకు గురైతున్నారు. ప్రతి నెల కరెంట్ బిల్లు చెల్లించాల్సిందే. కరెంట్ బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సేవలు ఎక్కడ నిలిపివేస్తారో.. అనే భయంతో ప్రతినెల విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. ఎక్కడికి వెళ్ళలో ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియని వృద్ధులు తమకు గ్రామ స్థాయిలో దరఖాస్తులు స్వీకరించి ఉచిత విద్యుత్ అందేలా చూడాలని కోరుతున్నారు.

గృహజ్యోతి పథకం లబ్ధి పొందేలా చూడాలి



మాకు జీరో బిల్లు రాకపోవడంతో గత కొన్ని నెలలుగా విద్యుత్ బిల్లును చెల్లిస్తున్నాను. ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్నాను. నాకు జీరో బిల్లు రాకపోవడంతో విద్యుత్ బిల్లు చెల్లించడం భారంగా మారుతోంది. దయచేసి గృహజ్యోతి వర్తించేలా చర్యలు తీసుకోగలరు.

-సుశీల (వినియోగదారురాలు)

మాకు జీరో బిల్లు దావడం లేదు సారు



అందరికీ జీరో బిల్లు వస్తుంది, మాకు రావడం లేదు. ప్రతి నెల విద్యుత్ బిల్లు చెల్లిస్తున్నాను. ఎక్కడ ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నాను. గ్రామ స్థాయిలో దరఖాస్తులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి. వెంటనే పథకం అమలు అయ్యేలా చేయాలి.

-గూడెపు రామవ్వ (వినియోగదారురాలు)

సవరణల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నాం

గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లు రానివారు సంబంధిత పత్రాలు ప్రత్యేక కౌంటర్‌లో ఇవ్వడం వలన సవరణ చేయడంతో పథకం వారికి వర్తిస్తుంది. ప్రజాపాలన దరఖాస్తులోని సవరణలకోసం ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేసాము ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలి. వారి సమస్యలకు పరిష్కారం చూపేల కృషిచేస్తాం.

- విజయ లక్ష్మి (వర్గల్ ఎంపీడీఓ)

ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్





గ్రామపంచాయతీ ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. మన చౌదరి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితా తయారీపై చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జిల్లాలోని 491 గ్రామపంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందని అన్నారు. చివరి ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా సమర్థవంతంగా తయారు చేసేందుకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రాజకీయ పార్టీలు పరిశీలించి ఈనెల 21వ తేదీ వరకు సలహాలు, సూచనలు గ్రామపంచాయతీ సెక్రటరీలకు గాని, ఎంపీడీవో కార్యాలయంలో అని అందించాలని కోరారు. స్వీకరించిన సూచనలు, సలహాలను పరిశీలించి ఈనెల 28వ తేదీన చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిద్ధిపేట రూరల్ మండలం నుంచి నారాయణరావుపేట మండలంలోకి మారిన 15 గ్రామపంచాయతీలు, 8 పునరావాస కాలనీల గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి సవరణ రాగానే వాటికి కూడా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ జారీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒక కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఉండేలా చూడాలని, 500 మంది ఓటర్లకు మించకుండా ఒక పోలింగ్ బూత్‌లో ఓటర్లు ఉండేలా చూడాలని, కులగనన నిర్వహించి రిజర్వేషన్లను గుర్తించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి, జెడ్పీ సీఈవో రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల, పాల్గొన్నారు.

యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దు

- రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి

నవతెలంగాణ-రాయపోల్



యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దని బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు. తాత్కాలిక ఆనందం కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం అనాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన సూచించారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని, ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవ చూపిస్తోందని, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని, ఎవరైన మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మేరి నిర్మల కుమారి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో ఈ నెల 20వ తేదీన కోలాభిరామ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో అమరులైనటువంటి అమరవీరులకు నివాళులు అర్పిస్తూ, హుస్నాబాద్‌లోని అన్నాబెర్ ప్రభాకర్ విగ్రహానికి పూలమాలవేసి మహమ్మద్నూర్ గుట్టల్లో అమరులైనటువంటి ప్రభాకర్‌తో పాటు మరో 13 మందికి నివాళులర్పించి గజ్వేల్‌లోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సభ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఈ ముగింపు సభకు తెలంగాణ రాష్ట్ర సీపీఐ పార్టీ కార్యదర్శి కొత్తగూడెం నుంచి శాసనసభకు ఎన్నికైన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సీపీఐ పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని ఆయన తెలిపారు. కావున ఈ ముగింపు సభకు సీపీఐ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పత్రిక సమావేశంలో సిద్ధిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు బట్టు దయానంద రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన నారాయణరావుపేట మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో జరిగింది. మృతుడి కుమారుడు నిరిగొండ వంశీ తెలిపిన వివరాల ప్రకారం తండ్రి నిరిగొండ వెంకటయ్య ప్రతిరోజు ఉదయం వ్యవసాయ పనులు చేసి ఏడు గంటలకు సెంట్రింగ్ పనికి వెళ్లేవాడు. బుధవారం రోజు మాదిరిగా వ్యవసాయ పనులకు వెళ్ళాడు. ఏడు గంటలైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చి వంశీ వ్యవసాయ పొలం వద్ద కు వెళ్లాడు. వెంకటయ్య ఒడ్డుపై పడిపోయి కనిపించాడు . వెంటనే వారి అమ్మకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకు న్నారు. వెంకటయ్య చుట్టుపక్కల గవ ఎనించగా మొక్కజొన్న కాపలి గురించి వేసిన ఇనుప కంచె విద్యుత్తు వైర్లు తగిలి ప్రమాదపు శాత్తు ఎడమ చేతికి తగలడంతో అక్కడికక్కడే మరణించాడు అని తెలిపారు. చిన్నకోడూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కుమారుడి వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎల్ఆర్ఎస్ యాప్‌లో ఆన్ లైన్ చేసుకొనుటకు సిద్ధం చేసుకోవాలి

నవతెలంగాణ -నంగునూరు



ఎల్ఆర్ఎస్ ఆప్ లో ఆన్ లైన్ చేసుకొనుటకు సిద్ధం చేసుకోవాలని నంగునూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ తెలియజేశారు. నంగునూరు గ్రామ పంచాయతీ పరిధిలో 2020వ సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కట్టుకున్న లబ్ధిదారులు మొత్తం 479 మంది ఉన్నారని చెప్పారు. ప్లాట్ యజమానులు డాక్యుమెంట్స్ జిరాక్స్ తీసుకొని వారి వారి స్థలములలో ఉండి ఎల్ఆర్ఎస్ యాప్ లో ఆన్ లైన్ చేసుకొనుటకు సిద్ధంగా ఉండగలరని కోరారు.

బస్ ప్రమాదంపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి

- డీఎం పర్యవేక్షణ లోపించి నిత్యం ప్రమాదాలు
- ప్రయాణికులకు సరిపడా బస్ సర్వీసులు పెంచాలి
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ లో బుధవారం జరిగిన బస్ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడి ఒకరి పరిస్థితి విషమంగా ఉందని జరిగిన బస్ ప్రమాదం పై ఆర్టీసీ విజిలెన్స్ అధికారులతో సమగ్రంగా విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాలు మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతు విధుల పట్ల నిబద్ధత లేకుండా నిర్లక్ష్యం చేస్తున్నా భాధ్యులైన ఆర్టీసీ డిఎం, సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బస్సులపై ఏమాత్రం పర్యవేక్షణ లేకుండా పోవడం వల్లే ఆర్టీసీ బస్సులో కెపాసిటీకి మంచి ప్రయాణికులను తీసుకెళ్తున్నారన్నారు. ప్రయివేటు బస్ యాజమాన్యంతో అధికారులు కుమ్మకై బస్సులో పర్యవేక్షణ చేయడం లేదన్నారు. రోడ్డు రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ బస్ డిపో అబివృద్ధి నూతన బస్ సర్వీసులు పెంచి డిపోలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా డిపో మేనేజర్ పనితీరుపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, సీపీఐ మండల నాయకులు కాల్వల ఎల్లయ్య పాల్గొన్నారు.

రసమయి బాలకిషన్‌పై చర్యలు తీసుకోవాలి

- బాధితుడు కనకం కుమారస్వామి వినతి
- చట్టపరమైన చర్యలు చేపట్టాలని తహసీల్దారుకు ఫిర్యాదు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ శివారులో 400, 401, 402 సర్వే నంబర్ల యందు అధికార దుర్వినియోగంతో అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నాడని పోరాటం చేస్తే అక్రమ కేసులు నమోదు చేయించి దుర్మార్గంగా వ్యవహరించాడని కరీంనగర్ జిల్లా ఉద్యమ కారుల ఫోరం చైర్మెన్ కనకం కుమారస్వామి అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ యందు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణం చేపట్టాడని నిర్ధారణవ్వడంతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కనకం కుమార స్వామి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.



ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు అందించాలి

తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన ఇళ్ల స్థలాలను అందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్ యందు ఉద్యమకారుల ఫోరం అధ్వర్యంలో ఇళ్ల స్థలాలు అందించాలని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రమందజేశారు. కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ కనకం కుమారస్వామి, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శానగొండ శరత్, మండలాధ్యక్షుడు జేరిపోతుల మధు, తాటి పెళ్లి శంకర్, దేవునూరి అంకుష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హత్యకు కుట్ర పన్నుతున్న బీజేపీ

- రాహుల్ గాంధీని చూసి బీజేపీ భయపడుతుంది
- బీజేపీ నేతలపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలి
- అక్బర్ పేట భూంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు







నవతెలంగాణ-సిద్ది పేట

రోజురోజుకు దేశంలో రాహుల్ గాంధీ పై వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బీజేపీ, శివసేన పార్టీ నాయకులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు విషం చిమ్మేలా వ్యాఖ్యలు చేస్తున్నారని, రాహుల్ గాంధీని చూస్తే వారికి భయమేస్తుందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్ధిపేటలో ముస్తాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కేంద్రమంత్రి రవణీత్ బిట్టు బీజేపీ నేత తర్వీందర్ సింగ్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఫ్లెక్సీ ని నాయకులు దగ్దం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీని విమర్శించే ముందు బీజేపీ, శివసేన పార్టీల నాయకులు కేంద్ర మంత్రులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. మరోసారి మా నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే నాలుక కోసిస్తామని హెచ్చరించారు. కేంద్రమంత్రి రవణీత్ బిట్టు, బిజెపి నేత తర్వీందర్ సింగ్, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలకుంట మహేందర్, బుచ్చిరెడ్డి, గ్యాదారి మధు, రియజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రాహుల్ గాంధీపై వివాదాస్పద వాఖ్యాలు చేసిన బీజేపీ నేతలపై కేంద్ర హోంశాఖ తగిన చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదురు దాడి తప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, దేశ ప్రధాన ప్రతిపక్ష నేతైన రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన వివాదాస్పదమైన వ్యాఖ్యలకు నిరసనగా అక్బర్ పేట భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రావ్ నిత్ బిట్టు రాహుల్ గాంధీని దేశంలో నెంబర్ వన్ టెర్రరిస్ట్ అని, మరో బీజేపీ నేత తన్వీందర్ సింగ్ దేశ ప్రతి పక్షనేతైనా రాహుల్ గాంధీకి మీ నాయనమ్మ గతే పడుతుందని వివాదాస్పద వాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. మరోవైపు మహారాష్ట్ర శివసేన షిండే వర్గానికి చెందిన సంజయ్ గైక్వాడ్ ఎమ్మెల్యే రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11 లక్షలు ప్రకటించడం చూస్తే బీజేపీ చిత్తశుద్ధి దేశంలో అల్లరి సృష్టించడానికి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. తాము కాంగ్రెస్ పార్టీ పక్షాన బీజేపీ నేతలు చేసిన వాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుబ్బాక మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు మంద చంద్రసాగర్, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హత్యకు బీజేపీ కుట్ర పన్నుతోందని, ఇందుకు ఆ పార్టీ నేత తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు నిదర్శనమని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ పిలుపు మేరకు బుధవారం గజ్వేల్ లో బీజేపీ నేత తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ విమర్శించే ప్రతిపక్ష పార్టీల నేతలపై ఈడి, సీబీఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తూ అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదని ఆక్షేపించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై చీకటి ఒప్పందాలతో ముందుకెళ్తూ కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, తజిముల్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు మతిన్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నక్క రేగొండ గౌడ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

గణపతి అనుగ్రహం అందరిపై ఉండాలి

-మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గణపతి ఏర్పాటు చేసి ఘనంగా నవరాత్రి వేడుకలు నిర్వహించి కన్నుల పండుగ గణపతి శోభాయాత్ర, నిమర్జనం చేసిన భక్తులకు అందరికీ గణనాథుని అనుగ్రహం ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిదేవుడు గణపతిని ఆరాధిస్తే అంతా మంచి జరుగుతుందని గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించి ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడానికి సహకరించిన మున్సిపల్ సిబ్బందికి వైద్య సిబ్బందికి పోలీసులు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ



నవతెలంగాణ-దుబ్బాక

ఈ నెల 21న దుబ్బాక పట్టణ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను సిద్దిపేట ఏసీపీ జీ.మధు బుధవారం పరిశీలించారు. పట్టణంలోని పెద్ద చెరువు కట్టను పరిశీలించి నిమజ్జనం ఏర్పాట్లను సీఐ శ్రీనివాస్ తో కలిసి ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరంలో వినాయక నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏసీపీ వెంట దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్,ఎస్ఐ వీ.గంగరాజు ఉన్నారు. అంతకుముందు దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి పెద్ద చెరువు కట్టను కమిషనర్ కే.రమేష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. వారి వెంట ఎస్ఐ గంగరాజు, కౌన్సిలర్ బంగారయ్య మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

కిసాన్ కాంగ్రెస్ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా రిప్పల స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ంగా నియామకమైన రిప్పల స్వామి బుధవారం నియామక పత్రాన్ని సిద్దిపేట జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొన్యాల బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందుకున్న రిప్పల స్వామి కి వినతి పత్రం అందించారు. నా మీద నమ్మకంతో కిసాన్ కాంగ్రెస్ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా నియమించిన కిసాన్ కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిజేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నా శక్తి మేరకు పని చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం కొన్యాల బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాడి రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ రావడానికి ఎంతో దోహదం చేసిన కిసాన్ కాంగ్రెస్ రాబోయే రోజుల్లో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తుందని అన్నారు.

మృతుని కుటుంబానికి అర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుపేద నంగునూరు మల్లయ్య అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజాము మృతి చెందాడు. నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న స్థానిక నాయకులు, సోసైటి డైరెక్టర్ కరెడ్ల వెంకట రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయంగా రూ.3 వేల అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఘణపురం బాల్ నరసయ్య, ఘణపురం డీలర్ సాయిలు, అనంతారం రఘుపతి, కోడూరు శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషణ అభియాన్‌పై అవగాహన



నవతెలంగాణ - దుబ్బాకరూరల్

దుబ్బాక మండలం తిమ్మాపూర్ సెక్టార్ పరిధిలోని బల్వంతాపూర్ -1వ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైసర్ రాజేశ్వరి, పోషన్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్, ఏఎన్ఎం వందనతో కలిసి దుబ్బాక సీడీపీఓ ఎల్లయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్లో గర్భిణలకు,బాలింతలకు, పోషకా హర పదార్థాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి, వాటి విలువలపై అవహగాహన చేశారు. సరైన పోషణ ,ఆరోగ్య తెలంగాణ -పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని దుబ్బాక సీడీపీఓ ఎల్లయ్య అన్నారు. దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో ప్రతి లబ్దిదారులకు పోషక ఆహారం అందిస్తూ ,వాటి విలువలపైన అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భిణీ, బాలింతలు, పిల్లల ఎదుగుదల సంరక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తూ, రక్త హీనత,బరువు లోపలకి చెక్ పెట్టేందుకు పెద్ద ఎత్తున పోషణ మాసం కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భిణీ మొదటి రోజు నుంచి బిడ్డ పుట్టిన తర్వాత రెండేళ్ల వరకు తీసుకోవలసిన పోషక పదార్థాలు, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆశవర్కర్ శోభ,గర్భిణీలు బాలింతలు, పిల్లలు, తిమ్మాపూర్ సెక్టార్ అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి శోభాయాత్ర

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో గణపతిని పూజలు అందుకున్నారు.11 రోజులు పాటు పూజలు అందుకున్న మహా గణేశుడు మంగళవారం సాయి భార్గవ శర్మ పూజ లో పాల్గొని లడ్డు తీసుకున్న వారికి సన్మానం చేసినారు. లడ్డు వేలం పాటలో పాల్గొని 15100, కొత్తపల్లి బిక్షపతి ప్రమీల ,దంపతులు కైవాసం చేసుకున్నారు, కలశము చెల్లా 9200, కొత్తపల్లి యాదగిరి గౌడ్, పుష్పలత, దంపతులు, కైవసం చేసుకున్నారు. అనంతరం ఈ సంవత్సరం నూతనంగా ఏర్పాటు చేసిన లడ్డు టోకల్లో 101, కొత్తపల్లి వెంకట్ గౌడ్,కొత్తపల్లి బాల్ రాజు గౌడ్, రేణుక దంపతులు, కూ కైవసం చేసుకున్నారు. వివిధ వినాయకుడి సంబందించినవి భక్తులు వేలంపాటలో పాల్గొని కైవసం చేసుకున్నారు అనంతరం, ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపానికి, వివిధ రకాలకు సహకరించిన దాతలుకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదస్ శ్రీనివాస్, మాజీ కొ ఆప్షన్ హైమద్, ఆకుల ప్రభాకర్, కొత్తపల్లి వెంకట్ గౌడ్,అందించినవారికీ శాలువతో సత్కరించి సన్మానం చేశారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదస్ శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని గణపతిని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని పూజలో పాల్గొన్న మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గుడికి సహకారం అందించిన వారి షాలోతో సత్కరించి వాటి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆటల పాటలతో , కళా ప్రదర్శనతో, చిన్న పిల్లలు పెద్దలు మహిళలు జై జై గణేష్ అంటూ భక్తులు వీడ్కోలు పలికారు ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్

గజ్వేల్‌లో ఢిల్లీ వాలా హొటల్ గల్లీలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో నవరాత్రి వేడుకలు అట్టహాసంగా నిర్వహించి గణపతి శోభాయాత్ర గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతి లడ్డు వేలం పాటలో స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు గాడి పల్లి అనూప్ రూ.50 వేలకు కైవసం చేసుకున్నారు. అలాగే బీజేపీ యువ నాయకుడు కాశమైన సందీప్ టెంకాయ కలశం రూ.15,500 కు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు ఎస్ సీ సంతోష్ గుప్తా మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహం అత్యంత భారీ గణపతి ఏర్పాటు చేసి భారీ సెట్టింగ్ లతో గణపతిని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించిన యువకులను అభినందించి, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

గురుకుల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్.బాబురావు, కె.రామ్ చరణ్, యు.ఉదయ్‌కుమార్, ఎస్. సంజయ్ కుమార్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అర్హత సాధించారన్నారు. అలాగే సెప్టెంబర్ 19, 20 తేదిలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. పీడీ అరవింద్, పీఈటీ కె.అశోక్‌లను ఆయన అభినందించారు. రానున్న రోజులలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు.

వృత్తిలో భాగంగా ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదు

- మండల విద్యాధికారి ఎస్. యాదవ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట



వృత్తిలో భాగంగా ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదని మండల విద్యాధికారి ఎస్. యాదవ రెడ్డి అన్నారు. బుధవారం గుడి కందుల ఉన్నత పాఠశాలలో గత 16 ఏళ్లుగా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన కామిరెడ్డి రవీందర్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయనను ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానం సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించడమే కాకుండా వాలీబాల్ ఆట లు విద్యార్థులందరిని పరిశీలించి రాష్ట్ర స్థాయి పంపించిన ఘనత రవీందర్ రెడ్డికి దక్కుతుందన్నా రు. ఈ పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన ఆంజనేయులును ఎంఈఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్ తహసీల్దారును పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ తహసీల్దారు ఆరిఫా తల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. బుధవారం ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ మాజీ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చాడ సుధాకర్ రెడ్డిలు ఉమ్మడి ఖమ్మం జిల్లా ,డోర్నకల్ మండల పరిధిలోని గార్ల గ్రామంలో ఆమెను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట మల్లారెడ్డి, తదితరులున్నారు.

వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గల వినాయక మండపాన్ని బుధవారం మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం యాదవ్, దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశోక్, ఉపసర్పంచ్ స్వామి, ఉత్సవ కమిటీ నాయకులు, తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-చేర్యాల



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ పై బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తన్విందర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే స్పందించి పార్టీ పరమైన వేటువేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ, మండల అధ్యక్షులు మంచాల చిరంజీవులు, కొమ్ము రవి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పార్టీ పట్టణ కార్యదర్శి దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అర్థిక సహాయం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నంగునూరు మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ఫోన్ చేసి తెలియజేశారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి పరామర్శించి తక్షణ సాయంగా రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కరెడ్ల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరు విజయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఘణపురం బాల్ నరసయ్య, అనంతారం రఘుపతి, డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘణపురం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.